


బుధవారం 15 జూలై 2026 పేజీలు : 8

# కడెం, దస్తురాబాద్, మండలాల్లో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన



కేజీబీవీ లలో విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పిస్తూ, మెరుగైన విద్యను అందించాలి:

ఎస్ఐఆర్ ఫారముల డిజిటలైజేషన్ వెంటనే పూర్తి చేయాలి. కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాలు

# ఇందిరమ్మ ఇండ్ల ఎల్ 1 జాబితా పరిశీలన త్వరగా పూర్తి చేయాలి

## కలెక్టర్ కె.హరిత ఆదేశం

## మొదటి విడతలో 9 వేల 306 ఇండ్లు మంజూరు



ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎల్ 1 జాబితాలో ఉన్న కచ్చా ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, గెజిటెడ్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.



# సింగరేణిని కాపాడేందుకు కేంద్రం కట్టుబడి ఉంది

-- కార్మికుల భవిష్యత్‌కు భరోసా ఇస్తాం.. కాంగ్రెస్--బీఆర్ఎస్ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో సింగరేణి సంక్షోభంలోకి వెళ్లింది.. తాడిచర్ల.. 2 కోల్ బ్లాక్‌తో సంస్థకు కొత్త ఊపిరి

బొగ్గు, గనుల కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

# 39వ డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ విజ్ఞప్తి

## స్ఐఆర్ ఓటరు ఫారం నింపి ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపు

**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 39వ డివిజన్ పరిధిలోని ప్రజలందరూ తప్పనిసరిగా ఎస్ఐఆర్ ఓటరు ఫారం నింపి సమర్పించాలని కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ కోరారు. ఓటరు ఫారాలు అందని వారు లేదా ఫారం నింపడంలో ఏవైనా సందేహాలు ఉన్న వారు సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు)లను సంప్రదించాలని ఆమె సూచించారు. బూత్ నంబర్ 200 (రైజింగ్ సన్ స్కూల్)కు బీఎల్ఓ సరూప (9676502970), బూత్ నంబర్ 203 (పోచమ్మ స్కూల్)కు బీఎల్ఓ వాసవి (9989134134), బూత్ నంబర్ 204 (సెంట్ పాల్ స్కూల్)కు బీఎల్ఓ సుజాత (8919860574) అందుబాటులో ఉంటారని తెలిపారు. వీరి వద్ద ఓటరు ఫారాలు కూడా లభిస్తాయన్నారు. అదేవిధంగా, ఎస్ఐఆర్ ఫారం నింపడంలో సహాయం అందించేందుకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రెండు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒకటి అశోక్ రోడ్డులోని సుజాత అంగన్‌వాడీ స్కూల్ సమీపంలో రేషన్



డీలర్ స్వప్న ఇంటి దగ్గర), మరొకటి సున్నంబట్టి ప్రాంతంలో రౌతు రవి ఇంటి సమీపంలో పనిచేస్తాయని వివరించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ఫారం నింపి సమర్పించాలని కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం తనను నేరుగా సంప్రదించాలని ఆమె తెలిపారు.

# వర్షాకాల వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలి

## డీఎంహెచ్‌వో డా. నరేందర్ రాథోడ్

**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి):** వర్షాకాలంలో కీటకజనిత, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశించారు. చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖానాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించిన ఆయన వైద్య సేవలను పరిశీలించి సమీక్ష నిర్వహించారు. అనంతరం చెన్నూర్ క్లస్టర్ పరిధిలోని అంగరాజుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కోటపల్లి, వేమనపల్లి ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను రోజువారీగా పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా, జపనీస్ ఎన్సెఫలైటిస్ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున దోమల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీల్లో సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యదర్శులు, మున్సిపల్ ప్రాంతాల్లో కార్పొరేటర్లు, వార్డు సభ్యుల సహకారంతో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. టైఫాయిడ్, కలరా, వాంతులు, విరేచనాలు, అతిసారం వంటి నీటి ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు శుద్ధమైన తాగునీరు వినియోగించాలని, నీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని ప్రజలకు సూచించాలని తెలిపారు. ప్రతి మంగళవారం, శుక్రవారం "శుభ్రత దినం"గా పాటిస్తూ ఇళ్లలోని కూలర్లు, కొబ్బరి బొండాలు, గుంతలు, కుండలు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా శుభ్రపరచాలని సూచించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వైద్యులు, సూపర్వైజర్లు పాఠశాలలు, హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించి పరిశుభ్రత, ఆహార భద్రతపై చర్యలు చేపట్టాలని తెలిపారు. స్టాప్ డయేరియా



కార్యక్రమంలో భాగంగా ఐదేళ్లలోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటికి ఓఆర్ఎస్, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచాలని సూచించారు. రాపిడ్ ఫీవర్ సర్వేలో భాగంగా ప్రతిరోజూ 50 ఇళ్లను సందర్శించి జ్వర బాధితులను గుర్తించి చికిత్స అందించడంతో పాటు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అసంక్రమణ వ్యాధుల నియంత్రణలో భాగంగా రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను ముందస్తుగా గుర్తించి మందులు అందించాలని, రోగుల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. మాతా--శిశు సంరక్షణలో 100 శాతం గర్భిణుల నమోదు, ఆసుపత్రి ప్రసవాలు, పూర్తి టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు .క్షయవ్యాధి నియంత్రణలో భాగంగా మొబైల్ ఎక్స్‌రే సేవల ద్వారా మారుమూల ప్రాంతాల్లో క్షయ రోగులను గుర్తించి చికిత్స అందించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో వ్యాధుల నివారణ చర్యలను మరింత విస్తరించాలని సూచించారు. అనంతరం చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్‌లు, ఓపీ సేవలు, ప్రత్యేక వైద్య నిపుణులు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని తూచా తప్పకుండా నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అరుణశ్రీ, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ కృష్ణతేజ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, సీహెచ్‌వోలు జగదీష్, కాకిరాల వెంకటేశ్వర్లు, పుట్ట సత్తయ్య, నాందేవ్, డీపీహెచ్ఎం ఆర్.ఎస్. పద్మ, వసుమతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, సూపర్వైజర్లు పాల్గొన్నారు

## బూత్ 217లో ఓటర్ల లెక్కింపు, నమోదు పనులు

**ఎంఆర్వో రియాజ్ అలీ పర్యవేక్షణలో ఇంటింటి సర్వే**



**ఆసిఫాబాద్, జూలై 14 ప్రజా జ్యోతి**(ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో బూత్ నంబర్ 217 పరిధిలో ఓటర్ల లెక్కింపు, నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆసిఫాబాద్ మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో) రియాజ్ అలీ క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంఆర్వో రియాజ్ అలీ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటరు జాబితా నుంచి ఎవరి పేరు కూడా మినహాయించకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

**సెక్రటేరియట్ ముట్టడిలో అక్రమ అరెస్టులను ఖండించిన డివైఎఫ్ఐ**

**ఇందిరా పార్కు వద్ద మహాధర్నాలో పాల్గొనాలని పిలుపు**




**ఆసిఫాబాద్ జూలై 14 ప్రజా జ్యోతి** వామపక్ష విద్యార్థి సంఘాలు పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ చేపట్టిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా అక్రమంగా అరెస్టు చేయడాన్ని డివైఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో అనేక విభాగాల్లో లక్షల్లో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీతో 2014లో అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్లు గడుస్తున్నా హామీని నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా అదే పరిస్థితి కొనసాగుతోందని, గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ఉద్యోగాల విషయంలో ఒకేలా వ్యవహరిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, అప్పటి వరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాలో నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి సతీష్, జిల్లా కమిటీ సభ్యులు చాపిడి శివ, మండల ఉపాధ్యక్షులు డోంగ్రే గజానంద్ పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో వేధింపులు

**యువతి ఆత్మహత్య కేసులో ముగ్గురు అరెస్ట్**

**ప్రధాన నిందితుడితో పాటు తల్లి అక్కకూ సంకెళ్లు**

**జైపూర్, జూలై 14 (ప్రజా జ్యోతి ):** జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామానికి చెందిన యువతి గోషిక మాధవి ఆత్మహత్య కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడి యువతిని తీవ్ర మానసిక వేదనకు గురిచేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన నిందితుడు గోనె వెంకటేష్‌తో పాటు అతని తల్లి గోనె శంకరమ్మ, అక్క గోనె శైలజలను మంగళవారం జైపూర్ పోలీసులు అరెస్ట్ చేసినట్టు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచేందుకు చర్యలు చేపట్టినట్లు సీఐ నవీన్ కుమార్ తెలిపారు. ఎస్సై భూమేష్‌తో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. రెండేళ్ల క్రితం గోషిక మాధవితో పరిచయం ఏర్పడిన వెంకటేష్, ఆమె తన ప్రేమను తిరస్కరించిన ప్పటికీ వెంటపడటం మానలేదు పదేపదే ఫోన్ కాల్స్ చేయడం పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తేవడం నిరాకరిస్తే బెదిరింపులకు దిగడం వంటి చర్యలకు పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నాడు.అంతటితో ఆగకుండా తన తల్లి శంకరమ్మ, అక్క శైలజకు విషయం చెప్పగా వారు కూడా వదలొద్దు ప్రయత్నిస్తే పెళ్లి జరుగుతుంది అంటూ ప్రోత్సహించినట్లు నిందితుడు తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు.అనంతరం ముగ్గురూ కలిసి యువతి ఇంటికి వెళ్లి వివాహం చేయాలని కోరినా కుటుంబ సభ్యులు నిరాకరించినట్లు పేర్కొన్నారు.దీంతో పెళ్లి చేయకపోతే యువతి పేరుతో తాను




ఆత్మహత్య చేసుకుంటానంటూ బెదిరించినట్లు విచారణలో తేలిందన్నారు.జూలై 10న గోదావరిఖనిలో మాధవిని మరోసారి కలిసి పెళ్లి విషయమై ఒత్తిడి తీసుకొచ్చిన వెంకటేష్, అంగీకరించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించినట్లు పోలీసులు తెలిపారు. మరుసటి రోజు పెద్దల సమక్షంలో జరిగిన పంచాయతీలోనూ యువతి కుటుంబం వివాహానికి నిరాకరించగా నిందితుడి తల్లి, అక్క మా వాడికి ఏదైనా జరిగితే ఊరుకోం అంటూ బెదిరించినట్లు దర్యాప్తులో వెలుగుచూసిందని పేర్కొన్నారు. విచారణలో భాగంగా వెంకటేష్ వద్ద ఉన్న వివో మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదే ఫోన్ ద్వారా యువతికి తరచూ కాల్స్ చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. శంకరమ్మ శైలజల వాంగ్మూలాలు కూడా నమోదు చేసి సాంకేతిక ఆధారాలు సూసైడ్ నోట్ మొబైల్ డేటా నిందితుల ఒప్పుకోలు ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ నవీన్ కుమార్ వెల్లడించారు.

## వర్షాభావం.. వరికి ప్రత్యామ్నాయ పంటల సాగు చేయండి

**– రైతులకు కలెక్టర్ కె. హరిత సూచన**

**ఆసిఫాబాద్, జూలై 14 ప్రజా జ్యోతి** ఎల్‌నినో ప్రభావంతో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు వరికి బదులుగా తక్కువ నీరు అవసరమయ్యే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు.చెరువులు, కుంటలు, సాగునీటి ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండకపోవడం, భూగర్భ జలాలు తగ్గే అవకాశాల నేపథ్యంలో వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించాలని తెలిపారు. బోరుబావుల ఆధారంగా సాగు చేస్తున్న రైతులు మొక్కజొన్న, ప్రొద్దుతిరుగుడు, కంది వంటి పంటలను సాగు చేస్తే నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు. జూలై 31 వరకు వర్షాభావ



పరిస్థితులు కొనసాగితే ఆగస్టు మొదటి వారంలో కందులు, ఉలవలు, అలసందలు, ఆముదం, నువ్వులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగు లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు.గత వానాకాలంలో జిల్లాలో 47,576 ఎకరాల్లో వరి సాగు జరగగా, అందులో 22,876 ఎకరాలు బోరుబావులు, 24,700 ఎకరాలు చెరువులు, కుంటలు, వర్షాధారంపై సాగయ్యాయని తెలిపారు. రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడంతో పాటు విత్తనాల లభ్యత, సాగు విధానాలపై మండల వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

## ఎస్ఐఆర్‌కు స్పీడ్ గేర్!

## డిజిటలైజేషన్‌పై ఫోకస్

**మంచిర్యాలరూరల్ జులై14(ప్రజాజ్యోతి)** జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ప్రక్రియలో భాగంగా ఎన్యుమ రేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు. మంగళ వారం హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన వారు ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా తహ సీల్దార్ పుష్పలతతో పాటుగా సంబంధిత అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలోఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం నమ్నూర్ గ్రామంలోని 123, 124, 125 నంబరు పోలింగ్ కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న




ఎస్ఐఆర్ పనులను పరిశీలించారు.విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు)తో మాట్లాడి ఇంటింటి సర్వే,ఓటరు వివరాల నమోదు,ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి ఓటరు వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయడంతో పాటు ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అతీఫ్,ఆర్ఐలు ప్రభు,మంగ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**జైపూర్, జూలై 14: ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని శెట్టిపల్లి గ్రామం అయినా మాజీ ఎంపీటీసీ జాగంటి గోపాల్ అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకున్నఎమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. గోపాల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాయకులు, ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల్లోకి రావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల విశ్వంబర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వేముల రవీందర్ గౌడ్, ఎలకంటి గ్రామ సర్పంచ్ గుడెల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పండగ రాజన్న, తాటి జైపాల్ గౌడ్, గడ్డం ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సతీష్ గౌడ్, నేరేడుగొండ రాంబాబు,బోయిని బాపు, ఎడ్ల అశోక్, ఆరెందల సుభాష్, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి కాజీపేట సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీకి మహాధర్నా విజయవంతం చేయాలి: సీపీఎం

**జూలై 15 ఇందిరా పార్క్ ధర్నాకు కరపత్రాల విడుదల**




**ఆసిఫాబాద్, జూలై 14 ప్రజా జ్యోతి** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 15న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్ మాట్లాడుతూ దేశంలో యువశక్తి అధికంగా ఉన్నప్పటికీ నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు.నిరుద్యోగ యువతకు తక్షణమే ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, నియామకాలు పూర్తయ్యే వరకు నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. మహాధర్నాలో నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, జె. రాజేందర్, గోడిసెల కార్తీక్, యువజన నాయకులు రాజ్‌కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎల్ 1 జాబితా పరిశీలన త్వరగా పూర్తి చేయాలి





## కలెక్టర్ కె.హరిత ఆదేశం

### మొదటి విడతలో 9 వేల 306 ఇండ్లు మంజూరు

**ఆసిఫాబాద్జులై 14 ప్రజా జ్యోతి** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎల్ 1 జాబితాలో ఉన్న కచ్చా ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, గెజిటెడ్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎల్ 1 జాబితాలోని కచ్చా ఇండ్లు గల లబ్ధిదారుల జాబితా పరిశీలన, మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత కోసం ఎల్ 1 జాబితాలో ఉన్న కచ్చా ఇండ్ల లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి వాస్తవ పరిస్థితులపై విచారణ చేసి నివేదికలు వెంటనే ఇవ్వాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు.ఎల్ 1 జాబితాలో కచ్చా ఇండ్లుగా నమోదైన ఇండ్ల సంఖ్య 2 వేల 300గా ఉందని, అందులో ఇప్పటివరకు 1 వేయి 800 ఇండ్ల పరిశీలన పూర్తయిందని, ఇంకా 500 ఇండ్ల పరిశీలన మిగిలి ఉందని తెలిపారు. గెజిటెడ్ అధికారులు ఇండ్ల పరిశీలనను త్వరగా పూర్తి చేయాలని కోరారు.మొదటి విడతలో 9 వేల 306 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు 683 ఇండ్లు పూర్తయ్యాయని, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి త్వరగా ఇండ్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు లబ్ధిదారులకు అందేలా చూడాలని ఆదేశించారు.ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా నమోదు పత్రాల డిజిటలీకరణను ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు అధికారి ప్రకాష్ రావు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, గెజిటెడ్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం పోలీస్ కమిషనర్



**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి భరోసా యాత్ర లో భాగంగా పెద్దపల్లి జిల్లా పర్యటనలో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని రామగుండంలో సింగరేణి భరోసా యాత్రలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్జీ–1 ఏరియా పరిధిలోని ఓసీపీ–5 వద్ద జరిగిన కార్యక్రమంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు పరస్పరం పలకరించుకున్నారు.కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి సింగరేణి చేయూత

**ఎస్టీపీపీలో పిల్లల చర్మవ్యాధుల వైద్య శిబిరం**

**120 మందికి వైద్య సేవలు**

**శిబిరాన్ని ప్రారంభించిన ఈడీ చిరంజీవి**




**జైపూర్ జూలై 14 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్టీపీపీ) ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది పిల్లల కోసం ఉచిత పిల్లల చర్మవ్యాధుల వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. శిబిరాన్ని ఎస్టీపీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్. చిరంజీవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడీ చిరంజీవి మాట్లాడుతూ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు సింగరేణి యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్లాంట్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో మంచిర్యాలకు చెందిన పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ రఘువంశీ (అవని ఆసుపత్రి), చర్మవ్యాధుల నిపుణురాలు డాక్టర్ రోజిత వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. మొత్తం 50 మంది చిన్నారులకు బాల వైద్య సేవలు, 70 మంది రోగులకు చర్మవ్యాధుల చికిత్స అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ జనరల్ మేనేజర్ ఎం.నరసింహారావు, డిస్పెన్సరీ వైద్యురాలు డాక్టర్ జానకి,రిటైర్డ్ డాక్టర్ జె.ప్రభాకర్తో పాటు అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత సర్పంచ్ అయినందుకే తనను అవమానించారు సర్పంచ్ ముడిమడుగుల సురేష్




**తాండూర్: జూలై 14 ప్రజాజ్యోతి** దళిత సర్పంచ్ అయినందుకే తనను తన ఫోటోను ఫ్లెక్సీలో అవమానపరిచారని తాండూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ ఆరోపించారు. మంగళవారం రోజున తాండూర్ ప్రెస్క్లబ్లో తాండూరు ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, వార్డు సభ్యులు పలువురు సర్పంచులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ డిసిసి అధ్యక్షులు పి రఘునాథ్ రెడ్డి, తాండూర్ మండలంలో ఏ సమావేశము ఏర్పాటు చేసినను తమకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రోటోకాల్ పాటించకుండా అవమానిస్తున్నారన్నారు. అందువల్లనే తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న బి ఎల్ సమావేశమును ఈ రోజుకుతాము బహిష్కరించామన్నారు. అలాగే తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ద బోయిన శంకర్ సైతం మండలంలోని సర్పంచులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాడన్నారు. తాము ఎలక్షన్ల బరిలో నిలబడి ప్రజలు ఓట్లు వేసి సర్పంచులుగా గెలిపించారని, తమకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే దృష్టికి, డిసిసి అధ్యక్షుల దృష్టికి తీసుకువెళ్లినను వారు సరిగా స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా పిసిసి అధిష్ఠానం, పిసిసి అధ్యక్షులు,డీసీసీ అధ్యక్షులు, బెల్లంపల్లి ఎమ్మెల్యే సకాలంలో స్పందించి తాండూర్ మండలం లోని గ్రూపు రాజకీయాలను అరికట్టి,కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠానికి కృషి చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో తాండూరు మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ నష్టం జరిగే ప్రమాదం ఉందని వారు తెలిపారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాత నాగరాజు, తాండూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పట్టేం విష్ణు కళ్యాణ్, సహకార సంఘం డైరెక్టర్లు మసాడి తిరుపతి, కిస్టం పేట గ్రామ సర్పంచ్ సార్ల తిరుపతి, మాదారం త్రీ ఇంక్లైన్ సర్పంచ్ చందనాల రవికుమార్, తాండూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కడెం, దస్తురాబాద్, మండలాల్లో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

## కేజీబీవీ లలో విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పిస్తూ, మెరుగైన విద్యను అందించాలి:

## ఎస్ఐఆర్ ఫారముల డిజిటలైజేషన్ వెంటనే పూర్తి చేయాలి. కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాలు

**ఖానాపూర్ జూలై 14 (ప్రజా జ్యోతి )**నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రా, మంగళవారం ఖానాపూర్ నియోజకవర్గంలోని దస్తురాబాద్, కడెం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనల్లో కేజీబీవీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ, ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన చేపట్టారు. ముందుగా కేజీబీవీ ను (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని) తనిఖీ చేశారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తూ, ప్రైవేటుకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థులు, అధికారుల సంఖ్య, ప్రస్తుత హాజరు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాన్ని పరిశీలించారు. అనంతరం దస్తురాబాద్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వసతులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ, రోజువారీగా సరాసరి ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య చికిత్సలు, వైద్యులు, సిబ్బంది సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు చికిత్సలు అందించాలన్నారు. ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఎప్పటికప్పుడు రికార్డులను పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం దస్తురాబాద్ లో జరుగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పరిశీలించారు. మొత్తం ఓటర్ల సంఖ్య, పంపిణీ పూర్తిచేసిన ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్ ప్రక్రియ వెంటనే ముగించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కడెం మండలంలో పర్యటించారు. ముందుగా మండల కేంద్రంలోని కేజీబీవీని తనిఖీ చేశారు. పదవతరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రతిరోజు



విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. పలు విషయాల్లో విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించి, విద్యార్థులకు పెన్నులు బహుమతులుగా ఇచ్చారు. సమాధానాలు చెప్పిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు వైద్యులంతా ప్రజలకు అందుబాటులో ఉంటూ చికిత్సలు అందించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో డీఈవో భోజన్న, డిఎంహెచ్ఓ రాజేందర్, తహసిల్దార్లు కనక యాదవ రావు, ఖాజా మొయినుద్దీన్, ఎంఈఓ లు గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, దస్తురాబాద్ సర్పంచ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్ల--2 కేటాయింపు సింగరేణికి అతిపెద్ద ఊరట

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**

**స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్న అధికారులు, కార్మిక సంఘాల నాయకులు**

**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి):** తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం సంస్థ భవిష్యత్తుకు అతిపెద్ద ఊరటనిచ్చే నిర్ణయమని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. తాడిచర్ల--2తో పాటు సింగరేణి పరిధిలోని ఇతర పెండింగ్ బొగ్గు బ్లాకులను కూడా సింగరేణికే కేటాయిస్తే సంస్థ ఉజ్వల భవిష్యత్తుకు మరింత బలం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా "ప్రజాప్రభుత్వ పాలనలో తాడిచర్ల--2 సాధన విజయోత్సవాలు" పేరుతో నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని అన్ని భూగర్భ, ఉపరితల గనులు, కార్యాలయాలు, వివిధ విభాగాల్లో ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు స్వీట్లు పంచుకొని ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఏరియాలోని ఆర్కే--7 భూగర్భ గనిలో జరిగిన ప్రధాన కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సందేశాన్ని ఉద్యోగులకు చదివి వినిపించి, అనంతరం స్వీట్లు, సందేశ పాంప్లెట్లను పంపిణీ చేశారు. ఇదే విధంగా ఇతర గనులు, విభాగాలు, కార్యాలయాల్లో ఆయా గనుల ఏజెంట్లు, మేనేజర్లు, విభాగాధిపతుల ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. అదేవిధంగా జీఎం కార్యాలయ ప్రాంగణంలో కూడా నిర్వహించిన కార్యక్రమంలోనూ జీఎం మునిగంటి శ్రీనివాస్ పాల్గొని ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి సందేశాన్ని వివరించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేసి తాడిచర్ల--2 సాధన విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, వరుసగా



గనులు మూతపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తాడిచర్ల--2 బ్లాక్ కేటాయింపు సింగరేణికి గొప్ప వరమని పేర్కొన్నారు. ఈ బ్లాక్‌లో సుమారు 400 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేపట్టే సామర్థ్యంతో దాదాపు 50 సంవత్సరాల పాటు గని కొనసాగుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 2,500 మందికి ప్రత్యక్ష ఉపాధి, అంతకంటే రెట్టింపు మందికి పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. తాడిచర్ల--2 కేటాయింపుకు కృషి చేసిన సింగరేణి యాజమాన్యం, అన్ని కార్మిక సంఘాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సింగరేణి పరిధిలోని ఇతర పెండింగ్ బొగ్గు బ్లాకులను కూడా సంస్థకే కేటాయిస్తే సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థకు మరింత భవిష్యత్తు భరోసా లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, సీఎంఓఏఐ ప్రతినిధి మల్లయ్య, పిట్ సెక్రటరీ సందీప్, ఆర్కే--7 గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, మేనేజర్ సంపత్, పిట్ సెక్రటరీ సారయ్య, జీఎం కార్యాలయ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అధికారులు, కార్మికులు కలిసి స్వీట్లు పంచుకొని తాడిచర్ల--2 సాధన విజయాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# ఎల్కంటి గ్రామంలో సింగరేణి ఉచిత వైద్య శిబిరం

**59 మందికి వైద్య పరీక్షలు ఉచితంగా మందుల పంపిణీ**



**జైపూర్, జూలై 14:** ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) ఆధ్వర్యంలో మండలంలోని ఎల్కంటి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన శిబిరంలో గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్టీపీపీ ఈడీ సీహెచ్ చిరంజీవి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా ప్రజల ఆరోగ్య పరిస్థితులను ముందుగానే గుర్తించి వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్రామ ప్రజలంతా ఇటువంటి ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 59 మంది గ్రామస్తులు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా వైద్యుల సూచనల మేరకు వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా భవిష్యత్తులోనూ ఇలాంటి శిబిరాలను కొనసాగిస్తామని సింగరేణి యాజమాన్యం వెల్లడించింది.

# మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్ ను పరామర్శించిన టి పి సి సి కార్యదర్శి అదిత



**ఖానాపూర్ జూలై 14( ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖ నాయక్ ఇటీవల అనారోగ్యం రీత్య హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసుకున్నారు విషయం తెలుసుకున్న టీపీసీసీ మహిళా కార్యదర్శి బెస్త అదిత ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖ నివాసంలో కలిసి మంగళవారం ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రేఖ నాయక్ భర్త అజ్మీర శ్యాం నాయక్ దంపతులను తొలిసారి ఖానాపూర్ విచ్చేసిన సందర్భంగా శాలువాతో సత్కరించారు త్వరలో కోలుకొని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాన్ని ప్రజల్లో చాటి చెప్పాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి ఆంధ్ర,అండమాన్ ఇంచార్జ్ అదిత అన్నారు కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంగా మాజీ చైర్మన్ మల్లేష్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా,రాజేశ్వర్ రెడ్డి ప్రసాద్ లచ్చన్న సత్తన్న విజయ్ రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## వాంకిడి కలాన్ జడ్పీహెచ్ఎస్‌లో కరాటే శిక్షణ ప్రారంభం



**వాంకిడి, జూలై 14 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో ఆత్మరక్షణ నైపుణ్యాలు పెంపొందించేందుకు పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ వాంకిడి కలాన్‌లో మంగళవారం కరాటే శిక్షణ తరగతులను ప్రారంభించారు. కరాటే శిక్షకుడిగా చాపిడి కుమార్‌ను నియమించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. నటరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా బాలికలు ఆత్మరక్షణలో నైపుణ్యం సాధించేందుకు కరాటే శిక్షణ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని క్రమం తప్పకుండా శిక్షణలో పాల్గొనాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సంతోష్, శారీరక విద్య ఉపాధ్యాయుడు విష్ణు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**చలో సచివాలయం ముట్టడిలో వామపక్ష నేతల అరెస్టు**

**విద్యాశాఖ మంత్రి నియామకం చేపట్టాలని డిమాండ్**




**ఆసిఫాబాద్ జులై 14 (ప్రజా జ్యోతి)** పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు సోమవారం రాత్రి చేపట్టిన చలో సచివాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు.రాత్రి 10 గంటల సమయంలో జరిగిన ఈ అరెస్టులను సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ రెడ్‌స్టార్ నాయకులు తీవ్రంగా ఖండించారు.అరెస్టు అయిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, సిపిఐ జిల్లా నాయకులు బోయిరే ప్రకాష్, సిపిఐఎంఎల్ రెడ్‌స్టార్ జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి, సిపిఎం జిల్లా నాయకులు జాడి తిరుపతి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్, సిపిఐ నాయకులు రాకేష్ ఉన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద 500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు పెండింగులో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయని, దీనివల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని కోరారు. మంత్రి లేకపోవడంతో విద్యా వ్యవస్థలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ నెరవేర్చలేదని, నిరుద్యోగులను మోసం చేస్తోందని విమర్శించారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లిన వారిపై అక్రమ అరెస్టులు చేయడం దారుణమని, ఇలాంటి చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# తాడిచర్ల-2 తరహాలో మిగిలిన బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి

**12వ వేతన సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని**

**కేంద్ర మంత్రికి సీఐటీయూ విజ్ఞప్తి**

**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి):)** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) శ్రీరాంపూర్ బ్రాంచ్ నాయకులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఇటీవల తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిన నేపథ్యంలో, అదే తరహాలో మందమర్రి ఏరియాలోని శ్రావణపల్లి, కేకే-6 బొగ్గు బ్లాకులను కూడా సింగరేణికే కేటాయించాలని కోరారు. అలాగే సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు 12వ వేతన సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి, పెండింగ్‌లో ఉన్న 12వ వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంలో మందమర్రి ప్రాంత అభివృద్ధి, సింగరేణి సంస్థ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆర్కే ఓసీ ఫేజ్-2 అటవీ అనుమతులతో పాటు శ్రావణపల్లి, కేకే-6 బొగ్గు బ్లాకులను పూర్తిగా సింగరేణి కాలరీస్ సంస్థకే కేటాయించాలని పేర్కొన్నారు. తాడిచర్ల-2 గనిలో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా సింగరేణి కార్మికుల చేతుల మీదుగానే చేపట్టాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న 12వ వేతన ఒప్పందాన్ని తక్షణమే అమలు చేసేందుకు 12వ వేతన సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెరిగిన జీవన వ్యయాల నేపథ్యంలో సింగరేణి కార్మికులు తమ వార్షిక



ఆదాయంలో గణనీయమైన మొత్తాన్ని ఆదాయపు పన్నుగా చెల్లిస్తున్నారని, ఈ భారాన్ని తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. కార్మిక హక్కులకు విఘాతం కలిగిస్తున్న నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేసి, కార్మిక అనుకూల విధానాలను కొనసాగించాలని కూడా వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అన్ని అంశాలను కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు శ్రీపతి, బానేష్, ఎస్ఆర్‌పీ-3 ఫిట్ కార్యదర్శి సాయిల శ్రీనివాస్, విజయ్, రమేష్తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల వినతి

**పెన్షన్ పెంపు, డీఏ, సీజీహెచ్‌ఎస్ తరహా వైద్య సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి**

**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థను రక్షించేందుకు, కార్మికుల భవిష్యత్‌ను సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసి ప్రస్తుతం వృద్ధాప్యంలో ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. సింగరేణి భరోసా యాత్రలో భాగంగా మంచిర్యాలకు వచ్చిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్మికులు, వారి కుటుంబాల ఆత్మీయ సభలో సంఘం ప్రతినిధులు ఆయనను కలిసి పలు సమస్యలను వివరించారు. వినతిపత్రంలో సింగరేణి సంస్థ అభివృద్ధికి, దేశ బొగ్గు ఉత్పత్తి పెరుగుదలకు తమ జీవితాలను అంకితం చేసిన వేలాది మంది ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం తీవ్ర ఆర్థిక, ఆరోగ్య ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం అందుతున్న పెన్షన్ జీవన వ్యయాలకు ఏమాత్రం సరిపోవడం లేదని, పెరుగుతున్న నిత్యావసర ధరలు, వైద్య ఖర్చుల కారణంగా విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కనీస నెలవారీ పెన్షన్‌ను రూ.15 వేలుగా నిర్ణయించాలని, పెన్షన్‌కు ద్రవ్యోల్బణ భత్యం (డీఏ) అనుసంధానం చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో సీజీహెచ్‌ఎస్ వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, సీపీఆర్ఎంఎస్ ఆరోగ్య బీమా పరిమితిని రూ.8 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచాలని, విశ్రాంత ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములకు ఉచిత వైద్య సేవలు కల్పించడంతో పాటు అర్హులకు గృహ వసతి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన



కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను శ్రద్ధగా విన్నారు. వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో విశ్రాంత ఉద్యోగులు హర్షం, ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవాధ్యక్షుడు రాళ్లబండి రాజన్న , ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, ఉపాధ్యక్షులు ఏ గంగన్న, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ మంచిర్యాల సభ్యులు మామిడిపల్లి అంజయ్య, టి. జనార్ధన్ స్వామి, జి. దోనికొండ పోచయ్య, లక్కాకుల లక్ష్మన్న, పోతురాజుల చంద్రయ్య, ఎర్ర శంకర్, ఎర్రకుల జనార్ధన్, చుండు గోవుర్తయ్య, అలివేన అంజయ్య, ఎండూరి రామన్న తదితరులు పాల్గొన్నారు .

# సింగరేణిని కాపాడేందుకు కేంద్రం కట్టుబడి ఉంది







**-- కార్మికుల భవిష్యత్‌కు భరోసా ఇస్తాం**

**కాంగ్రెస్--బీఆర్ఎస్ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో సింగరేణి సంక్షోభంలోకి వెళ్లింది.. తాడిచర్ల**

**--2 కోల్ బ్లాక్‌తో సంస్థకు కొత్త ఊపిరి**

**బొగ్గు, గనుల కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి**

**మంచిర్యాల/రామకృష్ణాపూర్, 14,జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థను రక్షించేందుకు, కార్మికుల భవిష్యత్‌ను భద్రపరచేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సింగరేణి ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో ఎలాంటి బిడ్డింగ్ లేకుండానే తాడిచర్ల--2 కోల్ బ్లాక్‌ను నేరుగా సింగరేణికి కేటాయించామని, దీనివల్ల సంస్థకు కొత్త ఊపిరి లభించడంతో పాటు వందలాది మందికి ప్రత్యక్షంగా, వేలాది మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగనున్నాయని అన్నారు. సింగరేణి భరోసా యాత్రలో భాగంగా రెండో రోజు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావుతో కలిసి మంచిర్యాల జిల్లాకు చేరుకుని, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో ఎన్.ఎం అలాగే శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్‌పీ--3 గని కార్మికులతో నిర్వహించిన మాట్లడారు . అదేవిధంగా ఎం. ఎన్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన కార్మికులు, కార్మిక కుటుంభాల ,బిజెపి సభ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సభకు మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడిన కిషన్ రెడ్డి, ఒకప్పుడు లక్ష మందికి పైగా ఉద్యోగులతో దేశానికి వెన్నెముకగా నిలిచిన సింగరేణి నేడు రాజకీయ నిర్లక్ష్యం, అవినీతి, తప్పుదోవ పట్టించిన పాలన కారణంగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.52 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఒక్క కొత్త బొగ్గు బ్లాక్‌ను కూడా తీసుకురాలేదని, ఒక్క పరిశ్రమను కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తోందని, సింగరేణికి రావాల్సిన నిధులను విడుదల చేయడం లేదని ఆరోపించారు. ఒకప్పుడు తెలంగాణ అభివృద్ధికి, దేశ పారిశ్రామిక రంగానికి వెన్నెముకగా నిలిచిన సింగరేణిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు సంస్థ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. సింగరేణిపై నీలినీడలు కమ్ముకున్నాయని, అవినీతి, అక్రమాలు పెరిగాయని, సంస్థ రాజకీయాల బారిన పడిందని కిషన్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రావాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకపోవడంతో సంస్థ అప్పుల ఊబిలోకి నెట్టబడిందని, ప్రస్తుతం కూడా సింగరేణి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక చొరవతో తాడిచర్ల--2 కోల్ బ్లాక్‌ను కేటాయించడం సింగరేణి చరిత్రలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. సంస్థకు మరిన్ని బొగ్గు బ్లాక్‌లు రావాల్సిన అవసరం ఉందని, సింగరేణిని కాపాడుకోవడం ప్రతి కార్మికుడి, ప్రతి తెలంగాణ ప్రజల బాధ్యత అని అన్నారు."సేవ్ సింగరేణి" నినాదంతో కార్మికులంతా ఏకం కావాలని పిలుపునిచ్చిన కిషన్ రెడ్డి, సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తాయని హామీ ఇచ్చారు. సంస్థను రక్షించడానికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అవసరమైన ప్రతి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణిని అప్పులపాలు చేసి నిర్వీర్యం చేశాయని ఆరోపించారు. తాడిచర్ల--2 కోల్ బ్లాక్ కేటాయింపుతో సంస్థకు గొప్ప ఊరటనిచ్చిందని, బంగారు బాతుగా ఉన్న సింగరేణిని గత ప్రభుత్వాలు దోపిడీ చేశాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, గత ప్రభుత్వాల అవినీతిపై చర్యలు తీసుకోవడంలోనూ విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్కాంలు, అవినీతికి నిలయంగా మారిందని విమర్శించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, దేశ ప్రయోజనాలే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సింగరేణి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సంస్థ భవిష్యత్‌కు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బండారు విజయరాణి, గోనె శ్యాంసుందర్ రావు, మాజీ ఎం ఎల్ ఎ శ్రీ దేవి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ముఖేష్ గౌడ్, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, సింగరేణి కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**కేంద్ర మంత్రికి ఘన సస్వాగతం ...గజ మాలతో సత్కారం ..**

**కాషాయం, భారి కట్ అవుట్లు , జండాలతో నిండిన మంచిర్యాల పట్టణం**

కాగా కేంద్ర మంత్రి రాక సందర్భంగా మంచిర్యాల పట్టణం కాషాయం, భారి కట్ అవుట్లు , జండాలతో నిండిపోయింది . భారీ కాన్వాయితో సభ స్థలం ఎన్.ఎం ఆర్ గార్డెన్స్ వద్దకు చేరుకున్నారు. కేంద్ర మంత్రికి ఘన సస్వాగతం పలికి గజ మాలతో , శాలువాలతో సత్కారం చేశారు . ఎన్నడు లేని బిజెపి సభ మరింత ఘనంగా జరిగింది.

## రాజంపేటలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం

**225వ పోలింగ్ కేంద్రాన్ని సమీక్షించిన గులాం జావిద్**



**ఆసిఫాబాద్ జూలై 14 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామపంచాయతీ పరిధి 225వ పోలింగ్ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జరుగుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వార్డు సభ్యుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గులాం జావిద్ సమీక్షించారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదు, వివరాల సవరణ ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. రాజంపేట పరిధిలో అర్హులైన ఒక్క ఓటు కూడా మిగిలిపోకూడదని, ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఓటరు జాబితా సంపూర్ణంగా ఉండేలా క్షేత్రస్థాయిలో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## మీడియాను అవమానించిన డీసీసీ అధ్యక్షుడు..!

**బీఎల్‌ఏ సమావేశంలో జర్నలిస్టులకు "మీరు ఎవరు..?" ప్రశ్న..**

**మీడియా వర్గాల్లో ఆగ్రహం**

**మీడియాకు అనుమతి లేదు మీరు వెళ్ళండి ఫోటోలు తీయకండి అన్న డిసిసి జిల్లా అధ్యక్షులు.**





**తాండూర్ జులై 14( ప్రజాజ్యోతి)** తాండూర్ లో నిర్వహించిన కాంగ్రెస్ బీఎల్‌ఏ సమావేశంలో మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి మీడియా ప్రతినిధుల పట్ల అనుచితంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సమావేశాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన జర్నలిస్టులను ఉద్దేశించి "మీరు ఎవరు..? ఎందుకు వచ్చారు..?" అంటూ ప్రశ్నించినట్లు అక్కడున్న మీడియా ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఈ వ్యాఖ్యలు జర్నలిస్టులను తీవ్రంగా కలచివేసినట్లు సమాచారం.సమావేశంలో చోటుచేసుకున్న ఈ పరిణామం స్థానిక మీడియా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు సమాచారం అందించడం కోసం విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాను నాలుగో స్థంభంగా భావిస్తారని, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు మీడియా స్వేచ్ఛను గౌరవించాలని జర్నలిస్టులు పేర్కొంటున్నారు. వార్తా సేకరణకు వచ్చిన విలేకరులను ప్రశ్నించడం, అవమానకరంగా మాట్లాడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మీడియా వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మీడియాతో క్షమాపణ కోరిన జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి సమావేశంలో ఆవేశంలో అనడం జరిగిందని సమావేశం అనంతరం ఫోన్ ద్వారా మీడియా సభ్యులకు క్షమాపణ కోరారు

## కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అలాగే సింగరేణి ఎస్ ఆర్ పి జి.ఎం మునిగంటి శ్రీనివాస్**



**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి):** జిల్లా పర్యటనలో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సింగరేణి అతిథి గృహానికి విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంత్రికి మొక్కను అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ. భాస్కర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాశ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ పాల్గొని కేంద్ర మంత్రిని మర్యాదపూర్వ కంగా కలిశారు. అదేవిధంగా సింగరేణి ఎస్ ఆర్ పి జి.ఎం మునిగంటి శ్రీనివాస్ కూడా మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గౌరవ వందనం స్వీకరించారు .

## లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**



**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి):** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ, ఉపాధి కల్పన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (సెర్ప్) కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు కాని మహిళలకు యూనిఫాం చీరలు పంపిణీ చేసినట్లయితే, వారిని వెంటనే సంబంధిత స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేర్చాలని సూచించారు. స్త్రీనిధి బ్యాంకు లింకేజీ కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని, రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) సున్నా స్థాయిలో ఉండేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అన్ని రకాల పొదుపు, రుణ కార్యకలాపాలను మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో సెర్ప్ సిబ్బంది చురుకుగా భాగస్వాములు కావాలని, ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల అధికారికీకరణ పథకం కింద ప్రతి కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ కనీసం ఇద్దరు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి యూనిట్ల స్థాపనకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని పి. చంద్రయ్య పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (సెర్ప్) అధికారులు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణికి గొప్ప వరం తాడిచర్ల-2 బ్లాక్

**కొత్త గనులతో సింగరేణికి పూర్వ వైభవం**

**జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్**



మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి): సింగరేణి సంస్థకు కొత్త గనుల అవసరం అత్యంత తీవ్రంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌కు మైనింగ్ లీజు అనుమతులు లభించడం సంస్థకు గొప్ప వరంగా నిలిచిందని సింగరేణి జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో మంగళవారం నిర్వహించిన తాడిచర్ల-2 బ్లాక్ సాధన విజయోత్సవ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో పాత గనులు క్రమంగా మూతపడుతున్న నేపథ్యంలో కొత్త గనులను ప్రారంభించడం అత్యవసరమని అన్నారు. భవిష్యత్తులో బొగ్గు ఉత్పత్తి కొనసాగాలంటే కొత్త బొగ్గు బ్లాక్‌లు సంస్థకు రావడం ఎంతో అవసరమని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవడంతో గత ఏడాది నైనీ బొగ్గు బ్లాక్‌కు అన్ని రకాల అనుమతులు సాధించి ఉత్పత్తి ప్రారంభించామని గుర్తు చేశారు. అదే విధంగా తాజాగా మైనింగ్ లీజు పొందిన తాడిచర్ల-2 బ్లాక్‌ను కూడా అనతి కాలంలో అభివృద్ధి చేసి ఉత్పత్తి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా సింగరేణి పరిధిలో ఉన్న ఇతర బొగ్గు బ్లాక్‌లు కూడా సింగరేణి సంస్థకే కేటాయించేలా ప్రభుత్వం అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. కొత్త బొగ్గు బ్లాక్‌లు అందుబాటులోకి రావడంతో సంస్థకు పూర్వ వైభవం తిరిగి వస్తుందని, ఉత్పత్తి సామర్థ్యం మరింత పెరిగి ఉద్యోగ భద్రతతో పాటు సంస్థ ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాడిచర్ల-2 బ్లాక్‌లో సుమారు 45 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తి కొనసాగించే అవకాశం ఉందని, ప్రతి ఏడాది కనీసం 60 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయవచ్చని తెలిపారు. ఈ గని ప్రారంభం సింగరేణి భవిష్యత్తుకు ఎంతో కీలకమన్నారు. తాడిచర్ల-2 బ్లాక్ సాధనలో ప్రత్యేక శ్రద్ధ చూపిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు, అలాగే మైనింగ్ లీజు అనుమతులు మంజూరు చేసిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో హైదరాబాద్ సింగరేణి భవన్‌లోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు పాల్గొని తాడిచర్ల-2 బ్లాక్ సాధన పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ ముస్కాన్ సమర్థవంతంగా అమలు చేయాలి

**: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, బాల కార్మికులు, వీధి బాలలు, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను గుర్తించి తక్షణమే రక్షించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని హోటళ్లు, దాబాలు, టీ స్టాళ్లు, గ్యారేజీలు, వర్క్‌షాపులు, పరిశ్రమలు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు, షాపింగ్ సముదాయాలు, వ్యవసాయ క్షేత్రాలు తదితర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించి వెంటనే రక్షించాలని అధికారులను ఆదేశించారు. రక్షించిన ప్రతి చిన్నారికి వైద్య పరీక్షలు, కౌన్సిలింగ్, విద్యలో పునఃప్రవేశం, కుటుంబ పునరావాసం లేదా అవసరమైతే బాలల సంరక్షణ సంస్థల్లో ఆశ్రయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే యజమానులు, చిన్నారులను దుర్వినియోగం చేసే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఎఫ్ఐఆర్ నమోదు చేసి నేరపూరిత చర్యలను అరికట్టాలని పోలీసు శాఖకు సూచించారు. బాలల హక్కుల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని స్పష్టం చేశారు. ఆపరేషన్ ముస్కాన్--లక్ష్యాల సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి రెస్క్యూ చర్యను పకడ్బందీగా నమోదు చేసి సంబంధిత శాఖలకు సకాలంలో నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని, బాలల రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డి.సి.పి. ఎ. భాస్కర్ మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై జరుగుతున్న దోపిడీ వంటి అంశాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై రాజీ పడకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పోలీసు, కార్మిక, విద్య, వైద్య ఆరోగ్య, రెవెన్యూ శాఖల అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ యూనిట్, చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంకు పెన్షనర్లకు కూడా ప్రమాద బీమా కల్పించాలి

## ఎంపీ గడ్డం వంశీకృష్ణకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం వినతి



**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఖాతాదారులకు అందుబాటులో ఉన్న ప్రమాద బీమా సౌకర్యాన్ని, యూనియన్ బ్యాంక్‌లో ఖాతాలు కలిగి ఉన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, కోల్ మైన్స్ పెన్షనర్లకు కూడా వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, యూనియన్ బ్యాంక్‌లో ఖాతాలు కలిగి ఉన్న సింగరేణి బొగ్గు పెన్షనర్లకు కూడా ఎస్‌బీఐ మాదిరిగానే రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించేలా కేంద్ర స్థాయిలో చొరవ తీసుకోవాలని ఎంపీని కోరినట్లు తెలిపారు. వినతిపత్రంపై వెంటనే స్పందించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ, హైదరాబాద్ మరియు న్యూఢిల్లీ కేంద్ర కార్యాలయాల్లోని యూనియన్ బ్యాంక్ ఉన్నతాధికారులతో మాట్లాడి, ఎస్‌బీఐ తరహాలోనే యూనియన్ బ్యాంక్ ఖాతాదారులైన సింగరేణి పెన్షనర్లకు రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించే అంశంపై తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు గజెల్లి వెంకటయ్య తెలిపారు. ఈ హామీతో యూనియన్ బ్యాంక్‌లో ఖాతాలు కలిగి ఉన్న వేలాది మంది సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, కోల్ మైన్స్ పెన్షనర్లకు భవిష్యత్తులో భరోసా కలిగే అవకాశం ఉందని సంఘం ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన సర్పంచ్



**నేరడిగొండ, జూలై 14(ప్రజాజ్యోతి,):** మండలంలోని కుమారి గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఆఖరు తేదీ కావడంతో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ ఎస్ఐఆర్ ఫారమ్‌ను ఎలాంటి తప్పులు లేకుండా, సక్రమంగా పూర్తి చేసేలా అవగాహన కల్పించారు. గ్రామంలో ఇప్పటికే ఎస్ఐఆర్ ఓటర్ జాబితా నమోదు ప్రక్రియ 80 శాతం పూర్తయిందని, మిగిలిన 20 శాతం ప్రక్రియను కూడా త్వరగతిన పూర్తి చేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఇందులో భాగంగా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి దరఖాస్తుల్లో ఎలాంటి తప్పులు దొర్లకుండా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజలకు పూర్తిస్థాయిలో సహకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆడేపు రవి, వార్డు సభ్యులు జి. సంతోష్, బీఎల్ఓలు భూతి పుష్పలత, నందెడపు రాజు, ఈజీఎస్ రాజేశ్వర్ మరియు తదితరులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో 'ఎస్ఐఆర్' కార్యక్రమం

## పాల్గొన్న జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు జీవి రమణ



**సోనాల, జూలై 14 ( ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రంలో ఈరోజు బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో 'ఎస్ ఐ ఆర్' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు జీవి రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, సమాజంలో ఓబీసీల అభివృద్ధి, వారి హక్కుల సాధనే లక్ష్యంగా బిజెపి ఓబీసీ మోర్చా నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ 'ఎస్ ఐ ఆర్' కార్యక్రమం ద్వారా ప్రజల్లో మరింత అవగాహన కల్పించడంతో పాటు, పార్టీ బలోపేతానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరే రవీందర్, ముఖ్య నాయకులు సుభాష్ పాటిల్ సూర్య, మిట్కారే రాజేశ్వర్, కచ్చ కాయల హరీష్, మానాల శేఖర్, రంజిత్ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు




**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి):** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి, పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. మంగళవారం హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం హాజీపూర్ మండలం నమ్నూర్ గ్రామంలోని 123, 124, 125 నంబరు పోలింగ్ కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు)తో మాట్లాడిన ఆయన, ఇంటింటి సర్వే, ఓటర్ల వివరాల నమోదు, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఓటరు వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయడంతో పాటు ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జోనల్ మీట్‌కు క్రికెట్ క్రీడాకారుల ఎంపిక



**మంచిర్యాల, జులై 14 (ప్రజా జ్యోతి):** హైదరాబాదులో నిర్వహించనున్న జోనల్ మీట్ క్రికెట్ పోటీలకు మంచిర్యాల, కొమురం భీం జిల్లాలకు చెందిన క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసి క్రీడా మైదానంలో మంగళవారం నిర్వహించారు. ఈ విషయాన్ని మంచిర్యాల జిల్లా కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపిక పోటీలను కాసిపేట ఎస్సై ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాతనపల్లి సర్పంచ్ శరత్ కుమార్, న్యాయవాది సంగీత, ప్రిన్సిపాల్ మడే రాజేష్ తదితరులు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అండర్-16, అండర్-19, అండర్-23 విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహించగా, అండర్-16, అండర్-19 విభాగాల్లో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో క్రీడాకారులు హాజరయ్యారని, ఆయా విభాగాల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. ముందుగా అండర్-23 విభాగానికి చెందిన క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు .అండర్-23 విభాగంలో ఎస్. శ్రీకాంత్, ఎన్. యశ్వంత్, ఎం. సాయి చరణ్, వరప్రసాద్, ఎన్. పవన్ కుమార్, ఎం. గోపాల్, జి. వంశీ, ఎన్. సుదీర్, కె. పవన్ కళ్యాణ్, సిహెచ్. వినయ్, మనోజ్, సిద్ధార్థ్, అనిల్ కుమార్, శ్రీ వర్ధన్, జస్వంత్, వినయ్, హరీష్, సతీష్ ఎంపికైనట్లు తెలిపారు. వీరు హైదరాబాదులో జరిగే జోనల్ మీట్‌లో పాల్గొని జిల్లాలకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు వివరించారు.

# 10లో జిల్లా ప్రథమ ర్యాంక్ విద్యార్థి శ్రీవల్లికి శ్రీరామ్ లైఫ్

## 1లక్ష ప్రోత్సాహకం అందజేత

## బ్రాంచ్ మేనేజర్ పి వినోద్ కుమార్




**ఖానాపూర్ జులై 14 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతిలో 575 మార్కులలతో జిల్లా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని శ్రీవల్లికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.1 లక్ష నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. ఈ మేరకు శ్రీరామ్ లైఫ్ ఖానాపూర్ బ్రాంచ్ మేనేజర్ వినోద్ కుమార్ తదితరుల చేతుల మీదుగా మంగళవారం అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థిని శ్రీవల్లి సంస్థకు కృతజ్ఞతలు తెలిపింది.తన తల్లిదండ్రులు అశ్విని, సాగర్‌తో పాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధించానని అంది విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఇలాంటి నగదు ప్రోత్సాహకాలు అందించడం అభినందనీయమని, దీంతో విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని పలువురు శ్రీరామ్ లైఫ్ సంస్థలు అభినందించారు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఈ ప్రోత్సాహకం ఎంతో ఉపయోగ పడుతుందని, తల్లిదండ్రులపై ఆర్థిక భారం కూడా తగ్గుతుందని అభిప్రాయపడింది.ఈ ప్రోత్సాహక పథకాన్ని పదో తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్, జూనియర్ విద్యార్థులకు కూడా విస్తరించాలని విద్యార్థిని శ్రీవల్లి కోరింది. ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది విద్యార్థులను కష్టపడి చదివేలా ప్రేరేపిస్తాయని, వారి తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలుస్తాయని పేర్కొంది.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బ్రాంచ్ మేనేజర్ పి. వినోద్ కుమార్ తో పాటు డివోలు లోకిని రాము, కేసరి రాజేందర్, దాత్రిక లక్ష్మణ్, అనూష, బిజినెస్ డెవలప్మెంట్ అధికారి కళ్యాణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలను యువత సద్వినియోగపరుచుకోవాలి








## జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)** జిల్లా యువత జాబ్ మేళాల సద్వినియోగ పరచుకొని ఉ పాధి అవకాశాలను పొందా లని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎస్టీయూ భవన్‌లో జిల్లా ఉపాధి కల్పన శాఖ, శ్రీ అష్టాలక్ష్మీ స్పిన్నింగ్ మిల్ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమా నికి మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భం గా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడు తూ ఈ జాబ్ మేళాకు దాదా పు 1000 మందికి పైగా అభ్య ర్థులు హాజరై తమ పేర్లనున మోదు చేసుకున్నారని, స్థాని కంగానే ఉద్యోగ అవకాశాలు లభించడం ప్రధాన కారణమ ని వెల్లడించారు. అష్టలక్ష్మి స్పి న్నింగ్ మిల్స్ యాజ మాన్యం తమను సంప్రదించి, పరిశ్రమ లో ఉన్న ఖాళీల వివరాలను తెలపడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. టెక్స్‌టైల్ పరిశ్రమ లలో టెక్నీషియన్లు, సూపర్ వైజర్లు, ఫిట్టర్లు, ఆపరేటర్లు వంటి వివిధ విభాగాల్లో నిరంతరం మ్యాన్‌పవర్ అవసరం ఉంటుందని పేర్కొన్నా రు. ఇప్పటికే ఈ పరిశ్రమలో వంద లాది మంది మహిళలు ఎంతో సురక్షితమైన, అనుకూలమైన వాతావరణంలో షిఫ్టుల వారీగా విజ యవంతంగా పనిచేస్తు న్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ జాబ్ మేళా ద్వా రా ఎంపికైన అభ్యర్థులకు సంస్థ తరపున ఆరు నెలల పాటు ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు వివరించారు. ఏ ఉద్యోగం లోనైనా శిక్షణ అనేది అత్యంత కీలక మైన భాగమని, ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా అభ్యర్థులు ఆసక్తితో, కష్టపడి, ఇష్టపడి పని నేర్చుకోవాలని సూచించారు. ఆరు నెలల శిక్షణ కాలంలో అభ్యర్థులు చూపే ప్రతిభ, వారి పనితీరు ఆధా రంగా ఉద్యోగాలను పర్మనెంట్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో యువత కు ఉపాధి కల్పించేందుకు ఈ ఏడాది ఇప్పటికే 4 లేదా 5 జాబ్ మేళాలు నిర్వహించామని, ఈరోజు అవకాశంరాని అభ్యర్థులు నిరాశ పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో స్థానిక కంపెనీలతో కలిసి మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహిస్తామని, యాజ మాన్యాలు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం నుండి వంద శాతం మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం పలువురికి నియామక పత్రా లను కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్ అందజేశారు. అదేవి ధంగా ఈ జాబ్ మేళా విజయ వంతంగా నిర్వహించినందుకు అధికారులను, స్పిన్నింగ్ మిల్ ప్రతినిధులను కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందిం చారు.ఈ జాబ్ మేళాలో జిల్లా ఉపాధి కల్పన అధికారి మిల్కా, ఆష్టాలక్ష్మి స్పిన్నింగ్ మిల్ ప్రతినిధులు విక్రాంత్ కేత న్, గణేష్, ఇతర అధికారులు, యువత, నిరుద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర వాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత అల్పాహారం అందజేత



**ఖానాపూర్ జూలై 14 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర వాడకు చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం ఉచిత అల్పాహారం అందజేస్తున్నట్లు సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి తెలిపారు ఈ మేరకు మంగళవారం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు ఇదివరకే పాత ఎల్లాపూర్ లో గల హై స్కూల్,ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కింద ఆటోను కొలుగొలు చేసిన విషయం విధితమే అయితే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న విద్యార్థులకు సౌకర్యాల కనుగుణంగా తన పంచాయతీలో సొంత ఖర్చులతో విద్యార్థులకు మేలు చేయడం గమనార్హం అలాగే పంచాయతీలో చెట్లనాటే కార్యక్రమాన్ని చేపట్టారు గ్రామంలో చెట్లు నాటాలని అందజేశారు ఇందులో పంచాయతీ కార్యదర్శి తో పాటు ఉపసర్పంచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసు విధులకు ఆటంకం క లిగించి ప్రభుత్వ ఆస్తిధ్వంసం చేసిన వ్యక్తికి ఏడాది జైలు

**రూ.1,000 జరిమానా**

**విధించిన నిర్మల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి**

**ప్రవెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు ప బ్లిక్ ప్రాపర్టీ యాక్ట్ కింద కేసు నమోదు**

**ఏడుగురు సాక్షుల విచారణ తో నేరం రుజువు**

**కేసు విచారణలో ప్రతిభ నిర్వ హించిన సిబ్బందిని ఆదిలాబా ద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ ప్రత్యేక అభినంద నలు**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)** పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ప్రభుత్వాస్య ధ్వంసం చేసిన వ్యక్తికి ఏడాది జైలు శిక్ష తోపాటు 1000 రూ పాయలు నిర్మల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి జరిమానా విధించారు.

**నేరస్తుడి వివరాలు**

పుంద్ర చిన్న గంగాధర్ (32) క్రాంతి నగర్, ఆది లాబా ద్ 2020 నవంబర్ 3వ తేదీన ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని శివాజీ చౌక్ వద్ద పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి అడ్డుతగిలి, పెట్రోలింగ్ వాహనం అద్దాన్ని ధ్వంసం చేసి న పుంద్ర చిన్న గంగాధర్ (32), క్రాంతి నగర్ నివాసిపై ఆదిలా బాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సుమోటో కేసు నమోదు చేశారు. అనంతరం ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాప ర్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయగా, నిర్మల్ జిల్లా కోర్టు లో విచారణ జరిగింది. కోర్టు డ్యూటీ అధికారి జోగు శ్రీకాంత్, లైసెన్ అధి కారి ఎస్ ఐ రమేష్ ఆధ్వర్యంలో ఏడుగురు సాక్షులను కోర్టులో ప్రవేశపె ట్టారు. ప్రభుత్వ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ. సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించగా, సాక్ష్యాధారాలను పరిశీలించిన నిర్మల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీ వాణి నేరస్తుడు పుంద్ర చిన్న గంగాధర్‌కు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.1,000 జరి మానా విధిస్తూ తీర్పు వె లువరించారు. ఈ కేసులో శిక్ష పడటా నికి కృషి చేసిన కోర్టు డ్యూటీ అధికారి జోగు శ్రీకాంత్, ఆదిలా బాద్ వన్ టౌన్ ఏ ఎస్ఐ గోకుల్ పాటు సంబంధిత సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ అభి నందించారు. ఆది లాబాద్ జి ల్లాలోని పిడిపిపి యాక్ట్ కేసులను నిర్మల్ జిల్లా కోర్టులో విచారణ చేపట్టడం జరుగుతుంది.

# సమాచార వ్యవస్థను పటిష్టం చేసి నేరాల నియంత్రణపై మరింత దృష్టి సారించాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అర్ధవార్షిక నేర సమీక్ష సమావేశంలో పోలీసు అధికారులకు పలు కీలక ఆదేశాలు**

**గంజాయి, గ్యాంబ్లింగ్, గేమింగ్, అక్రమ రాయితీ బియ్యం రవాణా, ఓపెన్ డ్రింకింగ్ పై కఠిన నిఘా కొనసాగించాలి**

**నాణ్యమైన దర్యాప్తుతో శిక్షల శాతం పెంచి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చే పట్టాలి**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)** సమాచార వ్యవస్థను పటిష్టం చేసి నేరాల నియంత్రణపై మ రింత దృష్టి సారించాలని ఆది లాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఆదేశించారు. అర్ధవార్షిక నేర సమీక్ష సమావేశంలో పోలీసు అధికారులకు పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. మంగళ వారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మం దిరంలో జిల్లా పోలీసు అధి కారులతో నిర్వహించిన అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశా నికి జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టే షన్ల పరిధిలో సమాచార వ్య వస్థ (ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్) ను మరింత బలోపేతం చేసి, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాబోయే ఆరు నెలల కాలానికి ప్రజలకు మరింత సమర్థ వంతమైన పోలీసు సేవలు అందించడంతో పాటు నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. జిల్లాలో గంజాయి రహిత వాతా వరణం ఏర్పడేలా కఠిన చర్యలు కొనసాగించాలని, గంజాయి వ్యాపారులు, వ్యసన పరులను గుర్తించి చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైన వారికి డి-అడిక్షన్ కేంద్రాల ద్వారా పునరావాసం కల్పించాలని తెలిపారు. అదేవిధంగా గ్యాంబ్లింగ్, ఆన్‌లైన్ గేమింగ్, అక్రమ రాయితీ బియ్యం రవాణా, ఓపెన్ డ్రింకింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ కొనసా గించాలని ఆదేశించారు. నమోదైన ప్రతి కేసులో నాణ్య మైన దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా శాస్త్రీయ ఆధారాలతో కేసులను బలోపేతం చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విని యోగించి శిక్షల శాతం పెంచే దుకు కృషి చేయాలని సూచిం చారు. ఆర్థిక నేరాల కేసులను వేగంగా పరిష్కరించి బాధితులకు నష్టం పూడ్చే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. వర్టికల్ విధానంను సమర్థవంతంగా అమలు చేస్తూ కేసుల్లో ఎలాంటి పెండెన్సీ లేకుండాపర్య వేక్షించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో సమానంగా వ్యవహరించాలని, చట్టం దృష్టిలో అందరూ సమానమే నని ప్రతి అధికారి గుర్తుంచు కోవాలని పేర్కొన్నారు. ప్రతి మండలంలో, గ్రామాలలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ను ప్రోత్సహిస్తూ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, బ్లూ కోల్ట్ బృందాల ద్వారా రాత్రి గస్తీని మరింత పటిష్టం చేసి ఆస్తి నేరాలు, ఇ తర నేరాల నివారణపై దృష్టి సారించాలని ఆదేశించారు. అదేవిధంగా పోలీస్ అక్క, ఖా కీ కిడ్స్ కార్యక్రమాల ద్వారా మహిళల భద్రత, సైబర్ నేరా లు, సోషల్ మీడియా విని యోగం, రోడ్డు భద్రతపై విస్తృ త స్థాయిలో ప్రజల్లో అవగాహ న కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గత ఆరు నెలల కాలంలో జిల్లాలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుం డా, ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించ డంలో కృషి చేసిన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజు ల్లో కూడా ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంత మైన పోలీసింగ్ అందించాలని సూచిం చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాల న) పి. మౌనిక ఐపీఎస్, ఉ ట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టె ఐపీఎస్, డీఎస్పీలు ఎల్. జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, ఎం. వెంకట నరసయ్య, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు,సబ్ ఇన్‌స్పెక్టర్లు, డీసీఆర్‌బీ, ఎస్‌బీ, ఫింగర్ ప్రింట్, రిజర్వ్, కమ్యూని కే షన్, ఐటీ కోర్ విభాగాల అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 17న యువజన సంఘాల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బాలశంకర్ కృష్ణ గోడపత్రుల ఆవిష్కరణ**




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)** ఈనెల 17న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం 2026 నిర్వహిస్తున్నట్లు యువజన సంఘాల సమితి జిల్లా అధ్య క్షుడు బాల శంకర్ కృష్ణ తెలి పారు. ఈ మేరకు మంగళవారం మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన గోడ పత్రులను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే శుక్రవారంఉదయం 9: 30 గంటలకు రిమ్స్ ఆడిటోరి యంలో యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వ ర్యంలో నిర్వహించ బడుతున్న ఈ మెగా రక్తదాన శిబిరానికి జిల్లా ప్రజలందరూ, యువతీ యువకులు, ఉద్యోగులు,వ్యా పారవేత్తలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని విజ్ఞ ప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షిషా, ఆదిలా బాద్ జిల్లా వైద్య మరియు ఆ రోగ్య శాఖ అధికారిని సాధన డైరెక్టర్, రిమ్స్, ఆదిలాబాద్ జై సింగ్ రాథోడ్‌లు పాల్గొన నున్నారని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈ కా ర్యక్రమంలో యువ జన సంఘాల ప్రతినిధులు బాల శంకర్ కృష్ణ, నిమ్మల ప్రశాంత్‌లు మాట్లాడుతూ, తలసేమియా బాధితులు, రక్తహీనతతో బాధపడు తున్న రోగులు, గర్భిణీ స్త్రీలు, గర్భకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి అత్యవసరంగా రక్తం అవసరమవుతుందని తెలిపారు. అందువల్ల ఈ మెగా రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రాణాలను కాపాడే మహోన్నత సేవలో భాగస్వా ములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్, రాంచందర్ మహాత్మే, షేక్ మాసూద్, అబ్దుల్ అజీజ్, పాసపుల రాజు, గణేష్ వర్మ, నవీన్ రెడ్డి, టాబ్రేజ్, మహే మూద్ ఖాన్, క్యాతం శివ ప్రసాద్ రెడ్డి, స్వప్న, మీలంద్ తదితరులు పాల్గొని మెగా రక్తదాన శిబిరాన్ని విజయ వంతం చేయాలని ప్రజలను కోరారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులను సన్మానించిన ఇచ్చోడ సర్పంచ్



**ఇచ్చోడ, జూలై 14, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇచ్చోడ మేజర్ గ్రా మపంచాయతీ సర్పంచ్ కొడప జలైజాకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను ఘనంగా సన్మానించారు.ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ కరాలయంలో ఐ ఎన్ టి యుసి అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన మునే శ్వర్ కొటేష్ కి ఇచ్చోడ సర్పంచ్ కొడప జలైజాకు శాలు వాతో సన్మానించారు. అనంతరం ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి, బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ముస్తఫాలను కూడాశాలు వాలుకప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల్ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ రషీద్, ఎస్సీసెల్ అధ్యక్షులు పట్ల గోవర్ధన్, యూత్ సోషల్ మీడి యా అధ్యక్షులు జాదవ్ మాధవ్, మాజీ జనరల్ సెక్రె టరీ చోలే ప్రభాకర్, సీనియర్ నాయకులు షఫీ అహ్మద్, మ జీద్ ఖాన్, బొజ్జ రవి, ప్రవీణ్, గణేష్, నవీన్, విష్ణు, రాజు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పా ల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గిరిజన సర్పంచ్‌లు



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కు చెందిన పలువురు ఆదివాసి గిరిజన సర్పంచులు మంగళ వారం భువనగిరి జిల్లా యాదా ద్రి (యాదగిరిగుట్ట) శ్రీ లక్ష్మీ నర సింహ స్వామిని దర్శించు కున్నా రు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా వర్షా లు పుష్కలంగా కురువాలని, పంటలు బాగా పండాలని, తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాల తో, పాడి పంటలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని కోరుకున్నా రు.ఈ కార్యక్రమంలో సిరికొండ మండలం రాయి గూడ సర్పంచ్ పెందుర్ లక్ష్మణ్‌రావు, కోట్నక్ వనిత సర్పంచ్ లక్కెట్టిపేట్, రాథోడ్ శారదా,సర్పంచ్ ఈ శ్వర్ నగర్, గోడం నర్మదా సర్పంచ్ రూమన్ కాస, తమ్మల అనసూయ సర్పంచ్ సీతాగోంది, తదితరు లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కి ఘనంగా సన్మానం




**బాసర జూలై 14 (ప్రజా జ్యోతి)** బాసర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నియమితులైన మాజీ సర్పంచ్ డి లక్ష్మణరావు ను ఈరోజు భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లాపూర్ సుధాకర్ రావు, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ ప్యాట్ల రమేష్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం రమేష్, శాలు వాతో ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించారు. మండల అధ్యక్ష పదవికి నామినేట్ చేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని వారు కోరారు.

## డిసిసి అధ్యక్షుడిని కలిసిన సిరికొండ మండల కాంగ్రెస్ నాయకులు



**ఆదిలాబాద్ టౌన్, జూలై 14, (ప్రజా జ్యోతి)**జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు డాక్టర్' నరేష్ జాద వ్ ని సిరికొండ మండల అధ్య క్షుడు కంచం లక్ష్మణ్ పలువురు నాయకులు మర్యాద పూ ర్వకంగా కలిశారు. మంగళవారం సిరికొండ మండలానికి చెందిన ఆదివాసీ సర్పంచ్‌లు జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షు ఢిని అయన నివాసంలో కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాల పరిస్థితిలు, సమస్యలు వివరించారు. రాబోయే రోజులలో సిరికొండ మండల మారుమూల గ్రామాలలో మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లు మీ ద్వారా మంజూరు చేయించాలని, సీసీ రోడ్లు, రేకులు షేడ్లు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిరికొండ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో కలసిన వారిలో నేరడిగొండ (జి) సర్పంచ్ పెం దూర్ వందన-గుణవంత్ రావు, నారాయణపూర్ సర్పంచ్ చిక్రమ్ విమలబాయి- రాము, కుంటా గూడ సర్పంచ్ కుమ్రా మీరాబాయి యాదవ్ రావు, ఇచ్చోడ ఏఎంసిడైరెక్టర్ పురక జగన్, బిఎల్ ఎ సూపర్ వైజర్ తొడసం భూపతి తదితరు లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సిరికొండ మండల అధ్యక్షులు కంచం లక్ష్మణ్ ను సన్మానించిన మాజీ ఎంపీ



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)** ఇటీవల నూతనంగా నియమి తులైన సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచం లక్ష్మన్ ను మంగళవారం మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్లే, రాజ్ గోండ్ సేవా సమితి రా ష్ట్ర అధ్యక్షులు సోయం బా పూరావు ఘణంగా సన్మానిం చారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావును క్యాంప్ కార్యాలయంలో సిరి కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం అయిన కంచం లక్ష్మణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన కీ సోయం బాపూరావు శుభాకాంక్షలు తెలిపి శా లువాతో సన్మానించారు. లక్ష్మణ్ వెంట సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా కోశీడ్ర నరేష్ రెడ్డి



**లక్ష్మణ చాంద, జులై 14 (ప్రజా జ్యోతి)** మండల కాంగ్రెస్ అధ్యక్షు నిగా కొంద్ర నరేష్ రెడ్డిని నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన నియామ క ఉత్తర్వులు జారీ అయి నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం రోజున నియామ క ఉత్తర్వులు జారీ చేశారు. మండల అధ్యక్షునిగా తనను ఎన్నిక చేసినందుకు పార్టీ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని నరేష్ రెడ్డి తెలిపారు.

# రైతు వేదికల ద్వారా స్వయం సహాయక బృందాలతో యూరియా అమ్మకాలు



జి ల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)**జిల్లాలో గ్రామీణ మహిళా సంఘాల ఆర్థిక పురోగాభి వృద్ధే ధ్యేయంగా రైతు వేదికల ద్వారా ఉమ్మడి ఎరువుల విక్రయ కేంద్రాల ఏర్పాటుకు జిల్లా యంత్రాం గం పకడ్బందీ చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎరువుల పంపి ణీ, ఆయిల్ ఫాం పంట సాగు, ఇతర అంశాలపై ఆయా శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎ రువుల కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉం చేందుకు రైతు వేదికల వద్ద స్వయం సహాయక బృందాల ద్వారా యూరియా అమ్మకాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల రైతులకు స్థా నికంగానే ఎరువులు లభించడంతో పాటు మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. జిల్లాలోని భీంపూర్, ఆదిలాబాద్ రూరల్, తాంసి, ఇచ్చోడ, బోరజ్, జైనత్, గుడి హత్నూర్, మావల, తలమడుగు సహా మొత్తం 15 మం డలాల్లోని రైతు వేదికల్లో మొ దటి విడతగా ఈ విక్రయ కేం ద్రాలను త్వరలోనే ప్రారంభిం చేందుకు చర్యలు చేపట్టామ న్నారు. ఎరువుల వ్యాపార నిర్వహణకు గాను ఎంపిక చేసిన మహిళా సంఘాలకు త క్షణమే 6 నెలల తాత్కాలికలై సెన్సులను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఈ కేంద్రాల ద్వారా క్రిమిసంహారక మందులు, విత్తనాల విక్రయాలకు లై సెన్సులు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వం ఎఫ్.ఓ.ఎఫ్.ఓ విధానా న్ని రద్దు చేసిన నేపథ్యంలో, రవాణా ఛార్జీల భారం సంఘాలపై పడకుండా స్థానిక మార్కెట్ ధరలకు అనుగుణంగా రైతుల నుండి రవాణా ఖర్చులను వసూలు చేసుకునే వెసులుబాటును మహిళా సంఘాలకు కల్పించారు. మహిళా సంఘాలు నిర్వహించే ఈ వ్యాపారానికి స్థానిక ఎం. పి. డి.ఓలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు లేబర్, సెక్యూరిటీ పరంగా పూర్తి అండగా నిలవాలని స్పష్టం చేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఎరు వుల స్టాక్ కొనుగోలుకు సం ఘాల వద్ద ఉన్న నిధులను వినియోగించుకోవాలని సూ చించారు. ప్రస్తుతం రైతు వేది కల్లో తాత్కాలికంగా ప్రారంభ మవుతున్న ఈ కేంద్రాలను, రాబోయే 6-7 నెలల్లో ఎన్. ఆ ర్. ఎల్.ఎం, బి.పి.జి నిధుల రూ. 30 లక్షలతో నిర్మించ బోయే శాశ్వత వి.ఓ భవనాలు, గోదాముల్లోకి మారుస్తామని తెలిపారు. విక్రయాలు, స్టాక్ వివరాలను ఎప్పటికప్పు డు ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే పనులను పరిగణన లోకి తీసుకోబోమని అధికారులను హెచ్చరిం చారు. 12 నెలల నీటి వసతి ఉన్న రైతులకు ఆయిల్ పామ్, నిమ్మ, మామిడి వంటి తోటల పెంప కానికి 40 నుండి 50 శాతం వరకు సబ్సిడీలు అందిస్తున్నా మని, ఆయిల్ పామ్ డ్రిప్ కోసం ఎకరానికి రూ.22,800 స బ్సిడీతో పాటు, తోటల నిర్వా హణకు 4 ఏళ్ల పాటు ఏటా రూ.4,200 ఇస్తామన్నారు. కే జీబీవీ విద్యార్థులకు జూలై 15 లోగా, ఇతర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జూలై 30 లోగా మొదటి జతయూ నిఫాంల కుట్టుపని పూర్తి చేసి, ఆ వివరాలను వెంటనే ఆన్ లైన్‌లో నమోదు చేయాలని ఏ పీఎంలను ఆదేశించారు. జిల్లాలో ఇంకా పొదుపు సంఘాల్లో చేరని 22 వేల మంది మహిళల ను గుర్తించి, జూలై 31లోగా వారిని సంఘాల్లో చేర్చి, బ్యాంక్ ఖాతాలు ఓపెన్ చే యించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వ ర్, డీఆర్‌డీఓ రవీందర్, డీసీఓ సత్యనారాయణ, డిఏఓ రవీం దర్, డిహెచ్‌ఎస్ఓ నర్సయ్య, మార్క్‌ఫెడ్ డిఎం మహేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారు లు, ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎపిఏంలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యసన నైపుణ్యాల పెంపునకు అధ్యాపకులు కృషి చేయాలి



జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)** విద్యార్థులలో అభ్యాసన సా మర్థ్యాలను పెంపొందించేం దుకు, తరగతి గదుల్లో వారి ని క్రియాశీలకంగా ఉంచేందు కు అధ్యాపకులు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్ట ర్ రాజర్షిషా అన్నారు. మం గళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా ఇంటర్మీడియేట్ కార్యాలయంలో తెలుగు లె క్చరర్ల కు నిర్వహించిన ప్ర త్యేక ఓరియంటేషన్ కార్య క్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సబ్జెక్టులపై స్పష్టత వచ్చేలా బోధనా పద్ధతులలో మార్పులు తీసుకురావాలని సూచించారు. ఇంగ్లీష్ మీ డియం విద్యార్థులకు అర్థ మయ్యే రీతిలో బోధించడం తో పాటు, అధ్యాపకులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్ ను మెరుగు పరుచుకోవాలని సూచించారు. కళాశాలల్లో నూతన పాఠ్యపుస్తకాల లభ్యతను పరిశీలించి, ఎక్కడై నా కొరత ఉంటే వెంటనే ప్రి న్సిపాల్, డి.ఐ.ఈ.ఓ ల దృ ష్టికి తీసుకువెళ్లి నివారించా లన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వినియోగాన్ని పెం చాలని, ఆన్‌లైన్ ప్లాట్‌ఫార మ్‌ల ద్వారా లభించే విద్యా విషయాలను తరగతి గదు ల్లో ప్రాక్టీస్ చేయించాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని అంచనా వేసేందుకు ప్రతిరోజూ హోంవర్క్ ఇవ్వాలన్నారు. వారి ఆత్మవి శ్వాసాన్ని పెంచేందుకు తొ లుత సులువైన ప్రశ్నలు, ఆ పై మధ్యస్థ, కఠినమైన ప్రశ్న లతో సాధన చేయించాల న్నారు. ఈ కార్యక్రమంలో జి ల్లా ఇంటర్మీడియేట్ విద్యా శాఖ అధికారి జాదవ్ గణేష్ కుమార్, ఇతర అధికారు లు, బోధన సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

# బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి





## జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)**పాఠశాలల్లో ఉపాధ్యాయు లు వినూత్న సాంకేతిక సాధ నాలను ఉపయోగించి వి ద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపుని చ్చారు. మంగళవారం పట్టణంలోని తిరుపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం, బొక్కల్ గూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గెజిటెడ్ నంబర్ -2)లో ఆంగ్ల భాష సబ్జెక్టులపై ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'శిక్షా కో-పైలట్' సాఫ్ట్‌వేర్ పై నిర్వహించిన 3 రోజుల శిక్ష ణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా ఉపాధ్యా యులు సులభంగా పాఠ్యాంశాల ప్రణాళికను తయారు చేసుకోవచ్చని, అందుకు సంబంధించిన వీడియోలను, అదనపు సమాచారాన్ని పొంది విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధిం చవచ్చని తెలిపారు. ము ఖ్యంగా వెనుకబడిన విద్యా ర్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారిని డిజిటల్ బోధన ద్వారా తరగతి గదుల్లో భాగ స్వాములను చేయాలన్నారు. ఫిజికల్ సైన్స్, ఆంగ్లం ఉ పాధ్యాయులు నిత్య జీవి తంలో జరిగే అంశాలను, క్రీ డలను శాస్త్ర సాంకేతికతతో ముడిపెట్టి బోధించాలని సూచించారు. ఉపాధ్యాయులు పొందిన శిక్షణ వివరాల ను, పాఠశాల భద్రతా ప్రణా ళికలను యూ-డైస్ ప్లస్ పో ర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. అలాగే, గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని 10% పెంచాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించడా నికి కాంప్లెక్స్ హెచ్ ఎంలు, ఎంఈఓలు నిరంతరం సమీక్షలు జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, ఉపా ధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తాంసి మండలంలో ఎస్ ఐ ఆర్ ఓటరు జాబితా సవర ణ ప్రక్రియను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



**తాంసి, జూలై 14, (ప్రజా జ్యోతి)** తాంసి మండలం పొన్నారి, కప్పర్ల గ్రామాలతో పాటు మండల కేంద్రంలో చేపడు తున్న ఎస్ ఐ ఆర్ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి, తాంసి ఎంఆర్ఓ గణేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పోలింగ్ స్టేషన్ల వారీగా జరుగుతున్న ప్రక్రియ వివరాలను ఆయన స్వయంగా పరిశీలించి తెలు సుకున్నారు. గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ఫారాలు నింపకపోతే ఓటు పో యే ప్రమాదం ఉందని బి ఎల్ ఓ లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి వచ్చిన శ్రీకాంత్ రెడ్డి ని పలు వురు సర్పంచులు, అధికా రులు, ప్రజలు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమమంలో ఆర్ఐ శకుంతల, ఆత్మ చైర్మ న్ కౌడాల నారాయణ, తాంసి కాంగ్రెస్ మండల ప్రెసిడెం ట్ కౌడాల సంతోష్, జీపీఓ అర్పణ, పొన్నారి సర్పంచ్ తలారి భూమన్న, ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, తాంసి స ర్పంచ్ సామ సంతోష్ రెడ్డి, కప్పర్ల సర్పంచ్ గంగ్రత్ అరుణ్ కుమార్, వార్డు మెంబ ర్ పెంటపర్తి స్వామి, తోట నరేందర్, మాజీ సర్పంచ్ అ శోక్, మాజీ ఎంపీటీసీ రఘు, అరుణ్, అశోక్ చెన్నెల, ఎస్.కె. అలీమ్, బూత్ లెవెల్ ఏజెంట్లు (బి ఎల్ ఎలు), బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ ఓ లు) తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**తాంసి మండలంలో నూరు శాతం ఓటరు నమోదు జరగాలి**

**ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)** ప్రజాస్వామ్యంలో ఓటు హ క్కు ఎంతో విలువైందని, అ ర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తాంసి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఓటరు నమోదు ప్రక్రియపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 65 శా తం ఓటరు నమోదు మాత్ర మే పూర్తయిందని, ఇంకా 35 శాతం నమోదు కావాల్సి ఉందన్నారు. చివరి రోజుల్లో సర్వర్లు బిజీగా ఉండే అవకాశం ఉన్నందున, ప్రజలు వెంటనే తమ పేర్లను న మోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడానికి బీఎల్ఓలు, స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఇంకా ఎవరైతే ఓటు హక్కు కోసం నమో దు చేసుకోలేదో వారి జాబి తాను సిద్ధం చేయాలన్నారు. అనంతరం వారి ఇళ్లకు వెళ్లి ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, ఒక కొత్త ఫోటోతో పాటు వారి తల్లిదండ్రుల వి వరాలను సేకరించి వేగంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయా లని చెప్పారు. రానున్న రో జుల్లో ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం ఓటు హక్కు వినియోగంపైనే ఆధారపడి ఉంటుందని, ఓటు హక్కును వినియోగించు కోని వారికి ప్రభుత్వ పథకాలు అందవని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించా లని కోరారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ నారాయణ, కాంగ్రెస్ తాంసి మండల అధ్యక్షులు కౌడల సంతోష్, డిసిసి ప్రధాన కార్యదర్శి రామ న్న యాదవ్, ఇందిరమ్మ క మిటీ మెంబెర్ రఘు రెడ్డి, ఎస్కె అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సోనాల లో కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డెస్క్ కి బారి స్పందన



**సోనాల, జూలై 14 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలో ఈ రోజుతో ఎస్ఐఆర్ ప్రకియ 84% పూర్తయిందని తెలిపారు. సోనాల మండల్ లో జిల్లా అధ్యక్షులు నరేష్ జాదవ్ గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తరఫున హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసామని వాటికి ప్రజల నుండి బారి స్పందన వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనీష్ కుమార్ తెలియచేసారు .ప్రజల సౌకర్యార్థం వారికి సహాయ సహకారాలు అందిస్తున్నామని ఈ ప్రక్రియ 100% పూర్తయ్యేవరకు అధికారులతో కలిసి పాల్గొంటామని తెలిపారు. నేడు కోటా( కె) గ్రామం లో ఎస్ఐఆర్, బి ఎల్ ఓ లతో కలిసి 90% పూర్తిచేశామని తెలిపారు. ఈ ప్రక్రియ కోసం నిరంతరంగా శ్రమిస్తున్న అధికారులు ఎమ్మార్వో మల్లేష్ గారికి ఆర్ఐ సునీత మరియు జీపీఓలకు బిఎల్ఓలకు మరియు కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లకు ,అధికార సిబ్బందికి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సి వ్ రివిజన్) ప్రక్రియను నిర్దేశి త గడువులోగా వేగవంతం గా, పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం క్యాంపు కార్యాలయం నుండి ఆయ న గూగుల్ మీట్ ద్వారా రెవె న్యూ, ఎన్నికల శాఖతో పా టు సంబంధిత శాఖల అధి కారులతో సుదీర్ఘ సమీక్షా స మావేశం నిర్వహించారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రస్తుత పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ దరఖాస్తులు, ఆన్‌లైన్ నమోదు, డిజిటలై జేషన్ తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావు ఇవ్వకుండా ప్రతి అధికారి బాధ్యతాయు తంగా పనిచేయాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడంతో పాటు ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి వెంటనే పరి ష్కరించాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా క్షేత్రస్థాయిలో అధి కారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, బీఎల్‌వోలు, సూపర్ వైజర్లు, మండల స్థాయి అధికారులు పరస్పరస మన్వయంతో పనిచేస్తూ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వా లని, ప్రతి దశను నిబంధనల ప్రకారం పూర్తి చేసి, అర్హు లైన ప్రతి ఓటరికి సేవలు అందేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రి యను పూర్తి చేసేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

## పరుగులు పెడుతున్న బుల్లెట్ ట్రైన్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. దీనిలో భాగంగానే ఫ్యూచర్ సిటీ సహా బుల్లెట్ ట్రైన్, మెట్రో వ్యవస్థలను కీలకంగా తీసుకుంది. మెట్రో ను సైతం ప్రభుత్వమే కొనుగోలు చేసింది. దీనిని విస్తరించే ప్రతిపాదనను కూడా సర్కారు సిద్ధం చేసింది. ఇక, ఫ్యూచర్ సిటీని 14 వేల ఎకరాలకు పరిమితం చేయాలని అనుకున్నా.. ఇప్పుడు దాదాపు మరో 14 వేల ఎకరాలకు విస్తరించనుంది. మరోవైపు బుల్లెట్ రైల్ కారిడార్ ప్రతిపాదనలు కూడా రెడీ అవుతున్నాయి. ఇవన్నీ.. చెప్పుకొనేందుకు బాగానే ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఏమేరకు సాకారం అవుతాయన్నది ప్రశ్నగా మారింది. దీనికి కారణం.. భూముల సమస్యే. అటు ఫ్యూచర్ సిటీ కోసం భూ సేకరణ (2013 నాటి చట్టం) చేపట్టాలని నిర్ణయించారు. కానీ, దీనికి అనుకున్న విధంగా ప్రజల నుంచి రెస్పాన్స్ రాలేదు. పైగా.. రాజకీయ జోక్యం పెరిగిందన్న టాక్ కూడా వినిపిస్తోంది. దీంతో భూసేకరణ వ్యవహారం ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. ఇక, బుల్లెట్ ట్రైన్‌కు ఆదిలోనే రెడ్ సిగ్నల్స్ పడుతున్నాయి. బహదూర్‌పురలో భూములు ఇచ్చేందుకు రైతులు ససేమిరా అంటున్నారు. పైగా ఈ భూముల్లోనే ఎక్కువగా పంటలు పండుతుండడంతో రైతులకు సెంటిమెంటుగా మారింది. దీంతో వారు సదరు భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఇప్ప టికే చేపట్టిన సర్వేలో 30 శాతం మంది తమ భూములు ఇవ్వబోమని చెబుతున్నారు. ఒకవేళ భూములు కావాలంటే బహిరంగ ధరలకు కొనుగోలు చేయాలని చెబుతున్నారు. ఇది సర్కారుకు మరింత భారంగా మారనుంది. మెట్రో పరిస్థితి కూడా దాదాపు ఇలానే ఉంది. ఒకవైపు భూముల సమస్యలతో పాటు.. మెట్రో అలైన్‌మెంటు విషయంలో చోటు చేసుకున్న విమర్శలు రాజకీయంగా ఇరకాటంలోకి నెడుతున్నాయి. మరోవైపు కేంద్రం నుంచి ఆశించిన మేరకు సహకారం లేదని సీఎం రేవంత్ స్వయంగా చెబుతున్నారు. రుణం విషయంలోనూ సర్కారు స్పందించడం లేదని అంటున్నారు. ఈ పరిణామాలతో ఈ మూడు ప్రాజెక్టులు కూడా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా మారడం గమనార్హం. కానీ, మరో రెండు సంవత్సరాల్లో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వీటిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

## రేవంత్ ఐదున్నర ఏళ్ల సీఎం..

**హైదరాబాద్ :** రెండు తెలుగు రాష్ట్రాలలో గతంలో చూడని ముచ్చట రానున్న కాలంలో చూడబోతున్నామా అంటే జవాబు అవును అనే వస్తోంది. ఉమ్మడి ఏపీ కానీ అంతకు ముందు ఆ తరువాత విభజన ఏపీలో తెలంగాణాలో కానీ అయిదేళ్ళ సీఎంలను ఇంకా చెప్పాలంటే అంతకు తక్కువ పదవీ కాలం పనిచేసిన ముఖ్యమంత్రులనే అంతా చూశారు. అతి తక్కువ కాలం పనిచేసిన నెల రోజుల సీఎం గా నాదెండ్ల భాస్కరరావు ఒక రికార్డు క్రియేట్ చేశారు. ఇపుడు అయిదున్నరేళ్ళకు పైగా సీఎం గా పనిచేసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త రికార్డు క్రియేట్ చేయబోతున్నారా అంటే రేవంత్ రెడ్డి మాటలను బట్టి చూస్తే జరగబోయేది అదే అని అర్ధం అవుతోంది ఆరు నెలలు ముందుకు : రేవంత్ రెడ్డి తాజాగా ఖమ్మం జిల్లాలో జరిగిన సభలో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఎన్నో ఆలోచనలు ప్రశ్నలు చర్చలకు తావిస్తున్నాయి. ఆయన ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాకు షెడ్యూల్ ప్రకారం 2028 డిసెంబర్ లో ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే ఈ ఎన్నికలు 2029 మే లేదా జూన్ లో జరుగుతాయని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఈ లెక్కన చూస్తే మరో ఆరేడు నెలల పాటు తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని అర్ధం అవుతోంది. అంతే రేవంత్ రెడ్డి ఏకంగా అయిదున్నర ఏళ్ళకు పైగా ముఖ్యమంత్రిగా ఉంటారని కూడా దీనిని బట్టి చెప్పుకోవాల్సి ఉంటుంది.అదే జరిగితే తెలంగాణాలో విపక్షాలకు అది భారీ షాక్ అని చెప్పాల్సి ఉంటుంది. విపక్షాలు అంటే బీజేపీ కాదు, బీఆర్ఎస్ అని కూడా ఇక్కడ భావించాలి. ఎందుకంటే బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. ఆ పార్టీ తలచుకుంటేనే తెలంగాణాలో సార్వత్రిక ఎన్నికలు మరో ఆరు నెలల పాటు పొడిగించబడతాయి. దాంతో మరో రెండేళ్ళు ఆగండి మనదే ప్రభుత్వం అని తరచూ బీఆర్ఎస్ అగ్ర నేతలు జనాలకు పార్టీ జనాలకు చెబుతున్నారు. ఇపుడు వారే దిగాలు పడాల్సి ఉంటుంది. రాజకీయాల్లో ప్రతీ క్షణం విలువ అయినదే. అలాంటిది ఏకంగా ఆరేడు నెలలు కాంగ్రెస్ కి అదనంగా కలసి వస్తే కనుక కచ్చితంగా తెలంగాణా రాజకీయ సమీకరణలనే అది సమూలంగా మార్చేసే చాన్స్ ఉంటుంది. అలాంటపుడు మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశమూ ఉండొచ్చు. ఏది ఏమైనా రేవంత్ రెడ్డి చెప్పిన ఈ మాటలు అయితే ఇపుడు తెలంగాణా రాజకీయాల్లో బిగ్ డిబేట్ గా మారబోతున్నాయని చెప్పక తప్పదు. దేశంలో ఇందిరమ్మ తరువాత : ఇక రేవంత్ రెడ్డి అన్న మాట ప్రకారమే తెలంగాణాలో అసెంబ్లీ ఎన్నికలు మరో ఆరు నెలల పాటు పొడిగించబడితే మాత్రం కచ్చితంగా రేవంత్ రెడ్డి రికార్డు క్రియేట్ చేసినట్లే. దేశంలో ఆరేళ్ళ పాటు ప్రధానిగా ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ టైం లో పనిచేశారు. ఆ విధంగా రేవంత్ రెడ్డి కూడా అయిదేళ్ళకు మించి అయిదున్నరేళ్ళ పాటు సీఎం గా పనిచేస్తే అది ఎప్పటికీ బ్రేక్ చేయలేని రికార్డుగా ఉండే అవకాశం ఉంది. ఏది ఏమైనా రేవంత్ రెడ్డి తాజా సభలో చేసిన సంచలన కామెంట్స్ బిగ్ డిబేట్ కి దారి తీస్తున్నాయి. మరి దీని మీద బీఆర్ఎస్ నేతలు ఎలా రియాక్ట్ అవుతారో చూడాల్సిందే.

### కేరాఫ్ ఎంహెచ్ ఆర్డీ భవన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ చతురతను మరోసారి చాటుకున్నారు. ఎంసీహెచ్‌ఆర్డీలో నిర్మించిన తన క్యాంపు ఆఫీసును మీడియా అందరికీ చూపించారు. బీఆర్ఎస్ చేస్తున్న అల్ట్రా లగ్జరీ..వందల కోట్ల బడ్జెట్ వంటి ఆరోపణలకు లైవ్ స్పందన ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో పాటు తాను కూడా స్వయంగా వారితో పాటు తిరిగారుఈ వ్యతిరేక ప్రచారాలకు చెక్ పెట్టాలని భావించిన సీఎం రేవంత్ రెడ్డి అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఎలాంటి దాపరికం లేదనే సంకేతాన్ని ఇస్తూ.. ఏకంగా మీడియా ప్రతినిధులందరినీ స్వయంగా నూతన క్యాంపు ఆఫీస్ ప్రాంగణంలోకి తీసుకెళ్లి ప్రతి విభాగాన్ని చూపించారు. భవనం లోపల ఉన్న ఇంటీరియర్ డిజైన్ల నుండి ప్రతీ చిన్న విషయాన్ని జర్నలిస్టులకు దగ్గరుండి వివరించారు. లగ్జరీ హంగులు, ఆర్భాటాలు లేకుండా ఒక సాదాసీదా మధ్యతరగతి ఇల్లు ఎలా ఉంటుందో, ఈ ప్రభుత్వ భవనం కూడా అలాగే ఉందనే విషయాన్ని కళ్లారా చూసేలా మీడియాకు స్పష్టమైన విజువల్స్ అందించారు. ముఖ్యంగా నివాస నిబంధనల పరిధిలోనే, పరిపాలనకు అవసరమైన రీతిలో మాత్రమే నిర్మాణం జరిగిందని రుజువు చేశారు.జర్నలిస్టులను స్వయంగా రెస్ట్‌రూమ్ వరకు తీసుకెళ్లిన ఆయన.. గత కేసీఆర్ పాలనలో కట్టిన ప్రగతి భవన్ లాగా నా ఆఫీసులో ఎలాంటి బుల్లెట్‌ప్రూఫ్ బాత్‌రూమ్స్ లేవు అంటూ సెటైర్లు వేశారు. గతంలో ప్రగతి భవన్ చుట్టూ ఉన్న ఇనుప కంచెలు, బుల్లెట్‌ప్రూఫ్ కిటికీలు, బాత్‌రూమ్‌ల గురించిన తీవ్రమైన వివాదాలను గుర్తు చేస్తూ.. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో అలాంటి రహస్యాలు, విలాసాలు ఏవీ లేవని మీడియా సాక్షిగా నిరూపించారు. బీఆర్ఎస్ చేస్తున్న విలాసవంతమైన భవనమనే ఆరోపణల్లో ఎలాంటి సత్యం లేదని తేల్చిచెప్పారు.వ్యూహాత్మకంగా సాగిన ఈ మీడియా టూర్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ఒకే దెబ్బకు రెండు పిట్టలను కొట్టినట్లయింది. ఒకవైపు ప్రతిపక్షం లేవనెత్తిన భవన వ్యయం, విలాసాల గాసిప్స్‌కు క్షేత్రస్థాయి ఆధారాలతో అడ్డుకట్ట వేయగా.. మరోవైపు ఈ ఆఫీసు వల్ల చుట్టుపక్కల ఉండే సామాన్య ప్రజలకు, రాకపోకలు సాగించే వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవనే క్లారిటీని ఇచ్చారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని చాటిచెబుతూ, గత పాలకుల రహస్య వైభవానికి.. ఇప్పటి ప్రజా ప్రతినిధుల సరళత్వానికి మధ్య ఉన్న తేడాను ప్రజల ముందుంచడంలో రేవంత్ రెడ్డి మార్క్ పొలిటికల్ స్ట్రాటజీ పూర్తిగా సక్సెస్ అయిందని అనుకోవచ్చు.

## మాజీ మంత్రి ఓటు గల్లంతు

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చివరి దశకు చేరుకున్న వేళ మాజీ మంత్రి ఓటే గల్లంతు కావడం చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణకుమారి పేరు గుంటూరు నగర ఓటరు జాబితాలో కనిపించకపోవడంతో ఆమె అధికారులను ఆశ్రయించారు. ఒక మాజీ మంత్రి ఓటే లేకపోతే సామాన్య ఓటర్ల పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఓటరు జాబితాలో తన పేరు లేదని ఎన్నికల అధికారులు చెప్పడంతో అరుణకుమారి ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం గుంటూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తన ఓటును పునరుద్ధరించాలని కోరారు.డాక్టర్ శనక్కాయల అరుణకుమారి 1999 నుంచి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రెండో మంత్రివర్గంలో ఆమెకు మంత్రి పదవి దక్కింది.ఇదిలా ఉండగా, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ముగింపు దశకు చేరుకుంది. ఇంటింటి సర్వే, డిజిటలైజేషన్ ప్రక్రియకు జూలై 14 చివరి గడువుగా నిర్ణయించారు.

## ఆదిలాబాద్ జిల్లాలో 16,17 న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటన

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంక టయ్య ఈనెల 16, 17 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నట్లు అధికా రులు తెలిపారు. ఐదుగురు సభ్యులతో ఆయన జిల్లాలో పర్యటిస్తారని పేర్కొన్నారు. 16న మధ్యాహ్నం ఆదిలాబాద్ లో జిల్లా అధికారుల తో జరిగే సమీక్ష సమావేశంలో పాల్గొంటారని, 17న ఉట్నూర్ మండలంలోని కుమ్మరి తాండ, ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్ నాగోబా ఆలయాన్ని సందర్శిస్తారని అధికారులు పేర్కొన్నారు.

## వంద శాతం ఎన్యుమరేషన్ పూర్తయ్యేలా చర్యలు చేప ట్టాలి

**బీఎల్వో లతో కలిసి ప్రక్రియ ను పర్యవేక్షించాలి**

**వారం రోజులు కష్టపడండి కాంగ్రెస్ అనుకూల ఓటు ఒ క్కటి కూడా పోకండా జాగ్ర త్త వహించాలి**

**ఫాం నింపకపోతే ఓటు పో యే ప్రమాదం**

**అవగాహన సదస్సులో కం ది శ్రీనివాసరెడ్డి , నరేష్ జా దవ్ సూచనలు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 14, (ప్రజా జ్యోతి)** ఒక వారం రోజులు అన్ని పను లు వదిలి కేవలం ఎస్ ఐ ఆర్ పై దృష్టి పెట్టాలని అది లాబాద్ నియోజకవర్గ అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీని వాస రెడ్డి డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ అన్నారు. మంగళవారం బీఎల్ ఏ-2 లు, సూపర్ వైజర్లు మండల అధ్యక్షులు పార్టీ నాయ కుల, కార్యకర్తల తో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై కంది శ్రీనివా స రెడ్డి క్యాంపు కార్యాల యంలో జరిగిన సమావేశం లో పలు సూచనలు చేశారు. ప్రతి బూత్ స్థాయిలో ప్రజలతో నిరంతరం అందు బాటులో ఉండి ఎన్యూమ రేషన్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. బీఎల్ వోలతో అనుసం ధాన మై ఎన్యు మరేషన్ ప్రక్రియను పర్యవేక్షించి ఒక్క ఓటు కూడా పోకుండా చూడాలని సూచించారు.ఇందులో భా గంగా జైనథ్ మండలం 66 శాతంతో ఈ ప్రక్రియలో చాలా ముందుం దని అభినం దించారు. అనంతరం సా త్నాల మండల నాయకులు కూడా 60 శాతం ప్రక్రియను చేపట్టినట్టు తెలిపారు. బేల 57శాతం భోరజ్ మండ లం 54శాతం, పూర్తి చేసిందన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండ లం 53శాతం మావల 31 శాతం ఆదిలాబాద్ అర్బన్ లో 26 శాతం పూర్తి అయ్యిందన్నారు. ఈ వారం రోజులు కష్టపడి వంద శాతం పూర్తయ్యేలా కృషి చేయాలని సూచించారు. గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ఫా రాలు నింపకపోతే ఓటు పో యే ప్రమాదం ఉందని కంది శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎలు మండల అధ్యక్షులు మన అనుకూల ఓటు ఒక్కటి కూడా పోకుండా జాగ్రత్త వ హించాలని సూచించారు. బతికున్న ప్రతి ఓటరు యొక్క ఎన్యూమ రేషన్ ఫామ్ నింపేలా తగు జాగ్రత్తలు వహించాలన్నారు.డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ మా ట్లాడుతూ, ఎస్ఐఆర్ ఎ న్యూమరేషన్ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యంత బాధ్యతతో చేప ట్టాలని, ప్రతి ఇంటికి చేరు కుని ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఓ టరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖిజార్ పాషా, లీగల్ సెల్ చైర్మన్ మంగేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీ డర్ బండారి సతీష్, నాయ కులు సుధాకర్ గౌడ్, కొండా గంగాధర్, బూర్ల శంకర య్య, గుడిపెల్లి నగేష్, దౌలత్, వెంకన్న యాదవ్, రషీద్, అర్బజ్, షహీద్ తదితరులు పాల్గొన్నారు.